నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 12, జనవరి 2024 16 పేజీలు


## సాగర్‌ను సందర్శించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి



16లో...

# రైతుల సమస్యలపై ఫోకస్

- ధరణిలో సాంకేతిక సమస్యలపై అధ్యయనం
- కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- భూమాత ప్రవేశపెట్టేందుకు కార్యాచరణ



ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ, వ్యవసాయేతర ప్రజల ఆస్తుల నమోదు, ఉండే అధికారిక పోర్టల్ ధరణి. మొదటిసారిగా దేశంలో తెలంగాణ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ప్రారంభించింది. 2020, అక్టోబర్ 29న అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ధరణి పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రజలకు సంబంధించిన వ్యవసాయ ఆస్తులు ఈ పోర్టల్‌లో భద్రపరిచారు. ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచేందుకు భూమి రిజిస్ట్రేషన్‌లు, మ్యుటేషన్‌లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారీతనం, సురక్షితమైన సేవలను ప్రజలకు అందించడమే పోర్టల్ లక్ష్యం.

2లో..

## నల్లగొండ మున్సిపాలిటీకి జాతీయ, రాష్ట్ర స్థాయి ర్యాంకులు



16లో...

హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ కమీషనర్ కె.వెంకటేశ్వర్లు

నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త: స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో నల్లగొండ మున్సిపాలిటీ రాష్ట్రంలో మూడు ర్యాంకు, జాతీయస్థాయిలో 92వ ర్యాంకు సాధించిందని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిలీజ్ చేసిన స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు 2023లో లక్షకుపైగా జనాభా ఉన్న పట్టణాలలో జాతీయ స్థాయిలో 446 పట్టణాలు పోటీ పడగా నల్లగొండ పట్టణానికి 92వ ర్యాంకు దక్కిందన్నారు.

## జాన్‌పహాడ్ దర్గా ఉర్సు మహోత్సవానికి పటిష్ట బందోబస్త్



2లో...

- సిసి కెమెరాల నిఘాలో నిరంతర పర్యవేక్షణ
- సూర్యాపేట జిల్లా ఎస్పీ హెగ్డే

నేరేడుచర్లటౌన్, (పాలకవీడు) ప్రభాతవార్త : తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధిచెందిన మత సామరస్యానికి చిహ్నమైన పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద ఈనెల 25, 26, 27 తేదీలలో నిర్వహిం చు ఉర్సు ఉత్సవానికి పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ హెగ్డే అన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి



16లో...

- నిర్ణీత గడువుల్లో ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేయాలి
- తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే

మోటకొండూర్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 6 గ్యారెంటీ పథకాలకు సంబంధించిన ప్రజా పాలన ధరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే అన్నారు.

# రైతుల సమస్యలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ భూముల నమోదు, వారసత్వ విభజనను సరళీకృతం చేయడానికి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొద్ది నిమిషాల్లో పూర్తయ్యేలా చేసే ందుకు ప్రజలకు ఈ పట్టాదార్ పాస్ పుస్తకాలను వెంటనే అందించేందుకు గత ప్రభుత్వం ఈ పోర్టర్‌ను ప్రవేశపెట్టింది. అవినీతి నిర్మూలనలో, పారదర్శకత, జవాబుదారీతనం విధానానికి ధరణి పోర్టర్ ఎంతగానో తోడ్పడుతుందని గత పాలకులు పేర్కొన్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఎన్నికల ముందు ధరణి పోర్టర్‌ను తీసివేసి కొత్త పోర్టర్‌ను ఏర్పాటు చేస్తామని అన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ధరణి పోర్టర్‌ను తీసివేసి రైతుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం అధ్యయనం చేస్తుంది. ఈ మేరకు కొత్తగా కమిటీని కూడా ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. సదరు కమిటీ ధరణిలో ఉన్న లోపాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. ఈ పోర్టర్‌తో రైతులకు ప్రయోజనం కలుగుతుందా? నష్టం వాటిల్లుతుందా తదితర సమస్యలను అధ్యయనం చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. ఆ తరువాతే ప్రభుత్వం మరో పోర్టర్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించే అవకాశం ఉంది. భూమాత పోర్టర్‌ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చెప్పిన సంగతి తెలిసిందే. అప్పుడున్న బిఆర్ఎస్ పాలకులు ధరణి పోర్టర్‌ను రద్దు చేస్తే రైతులకు ఇబ్బందులు కలుగుతాయని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని గత పాలకులు సభలు, సమావేశాల్లో రైతులు, ప్రజలకు చెప్పిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి ధరణి పోర్టర్‌పై అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికీ ధరణి పోర్టర్‌లో రైతులు పలు సాంకేతిక సమస్యలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. నిషేధిత జాబితా భూములే ప్రధానంగా చెప్పవచ్చు. రైతులవి పట్టా భూములు అయినప్పటికీ ధరణి పోర్టర్‌లో నిషేధిత భూములుగా చూపిస్తుండడంతో రైతులకు పాలుపోని పరిస్థితి. తహసీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధరఖాస్తులు చేసుకుంటున్నారు. అయినప్పటికీ తిరిగి పట్టా భూములుగా ధరణిలో నమోదు కావడానికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. దీంతో రైతులు ఎంతగానో ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. భూములు నమోదు చేయడంలో నిర్లక్ష్యం కారణంగా పట్టా భూములు సైతం నిషేధిత భూములుగా ధరణిలో చూపిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ధరణి పోర్టర్‌ను ప్రక్షాళన చేయడమా కొత్తగా భూమాత పోర్టర్‌ను ప్రవేశపెట్టడమా అనే విషయమై ఆలోచన చేస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సైతం అదే పనిలో ఉంది. ధరణి పోర్టర్ ఏర్పాటైన తరువాత ఒక వైపు ప్రభుత్వ భూములు, మరో వైపు ప్రైవేట్ భూముల లావాదేవీలను పోల్చితే ప్రభుత్వ భూముల లావాదేవీలకు నష్టం కలిగింది. నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెంబర్‌ను ఎక్కించిన బై నెంబర్లు ఇవ్వకపోవడంతో సదరు సర్వే నెంబర్‌లోని భూమి పూర్తిగా నిషేధిత జాబితాలోకి వెళ్లింది. పట్టా భూములు ఉన్నప్పటికీ రైతులు లావాదేవీలు జరుపుకోలేని పరిస్థితి. గత కొంత కాలంగా లోపాలను సవరించాలని రైతులు ఎంతో మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికీ వేల సంఖ్యలో ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రైతుల సమస్యకు పరిష్కారం దొరకలేదు. వేలాది రూపాయలు వెచ్చించి భూములను కొనుగోలు చేసుకోగా నిషేధిత భూములుగా ఉండడం రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. రైతుబంధు కూడా వర్తించని పరిస్థితి నెలకొంది. నిషేధిత భూములు పట్టా భూములుగా మారేందుకు పెద్ద ప్రహసనంగా మారింది. ఇప్పటికీ ఎంతో మంది ధరఖాస్తులు చేసుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ సమస్య కొలిక్కి రావడం లేదు. రోజు రోజుకు భూముల విలువలు పెరిగిపోతున్నాయి. అమ్మకాలు, కొనుగోళ్లు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయి. పట్టా భూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండడంతో రైతులు అమ్మలేని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను వివిధ కోణాల్లో పరిశీలించిన అనంతరం ధరణిలో నెలకొన్న సాంకేతిక సమస్యలను అధ్యయనం చేసి కొత్త పోర్టర్‌ను ఏర్పాటు చేసి రైతుల ఇబ్బందులు తీర్చే దిశగా చర్యలు చేపట్టింది. ఎంత మేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాలి.

## జాన్‌పహాడ్ దర్గా ఉర్సు మహోత్సవానికి పటిష్ట బందోబస్త్



(మొదటి పేజీ తరువాయి..)

ఉర్సు ఉత్సవాలకోసం జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నేరేడుచర్ల నుండి దర్గాకు వచ్చే రహదారిపై, దామరచర్ల నుండి దర్గాకువచ్చే రహదారిపై ఏర్పాటు చేయనున్న పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం తీసుకోవలసిన చర్యలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. చందల్‌ఖానా సమీపంలోని సఫాయి బావిని పరిశీలించి దాని పవిత్రతను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ రాకను పురస ్కరించుకొని దర్గా ముజావర్ జానీ బాబా దర్గా సాంప్రదాయ పద్ధతిలో ఆయనకు స్వాగతం పలికారు. దర్గాలోని సైదులుబాబా సమాధులపై చాదర్లను సమరి ్పంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. మొదటిసారి దర్గాను దర్శించుకున్న ఆయనకు దర్గా విశిష్టతను పూజారి వివరించారు. మహంకాళిగూడెం వద్ద ఏర్పాటు చేసిన పుష ్కర్‌ఘాట్‌ను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు ఉభయ రా ష్ట్రాల నుంచి లక్షకుపైగా భక్తులు హాజరవుతారని, వారికి ఎటువంటి ఇబ్బందు లు కలగకుండా 500మంది పోలీస్‌సిబ్బందితో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దర్గాతోపాటు పరిసర ప్రాంతాలలో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష ్ట చర్యలు చేపడతామన్నారు. అనంతరం పాలకవీడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ట్రైనీ ఐపిఎస్ రాజేష్ మీనా, కోదాడ డీఎస్పీ ప్రకాశ్, హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, పాలకవీడు ఎస్ఐ లింగయ్యలు ఉన్నారు.

## పేద రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, మెడికల్ కళాశాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పౌష్టికాహార లోపం ఉన్న ప్రాంతాలను మండల వారీగా డాక్టర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు గుర్తించి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ లు పెంచాలని,ఆసుపత్రుల్లో సాధారణ కాన్పులు జరిగేలా డాక్టర్లు గర్భిణీ స్త్రీలకు అవసరమైన సూచనలు చేయాలన్నారు.2024లో డెంగ్యూ కేసులు నమోదుపై తెలుసుకున్నారు.డెంగ్యూ,సీజనల్ వ్యాధుల నివారణకు క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారుల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య చర్యలు, ఫాగింగ్ వంటివి చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇండ్ల పరిసరాలలో మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఇప్పటికీ ప్రారంభంకాని సబ్ సెంటర్ భవనాలు నిర్మాణం,అంగన్ వాడి భవనాలు నిర్మాణం ప్రారంభించాలని ఆదేశించారు.



సబ్ సెంటర్ జిల్లా కేంద్రంలో వృద్ధుల కోసం వృద్ధాశ్రమ స్థాపనకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ను కోరారు.అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు హేమంత కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమారి,మహిళా, శిశు, దివ్యాంగుల,వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొదలైన వివేకానంద ఉత్సవాలు



డిండి,జనవరి 11,ప్రభాతవార్త:

వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ డిండి శాఖ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ డిండి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి పురస్కరించుకొని క్రీడాపోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొంతినేని నరసింహారావు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నరసింహ మాట్లాడుతూ మనందరం సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు దేశంపట్ల,సమాజం పట్ల ఆలోచించాలని, విద్యార్థులు విద్యతోపాటు క్రీడ నైపుణ్యాన్ని కూడా పెంచుకోవాలన్నారు. అదేవిధంగా స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలని కోరారు. ఏబీవీపీ నాయకులతో కలిసి కబడ్డీ, ఖోఖో ఆటల పోటీలను ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గొర్రె కార్తీక్, ఎబివిపి నగర వైస్ ప్రెసిడెంట్ శ్రీనాథ్,నగర కార్యవర్గ సభ్యుడు పిల్లి సన్నీబాబు,కార్యవర్గ సభ్యులు నితిన్, హరిలాల్, సోమనాథ్, కుమార్, తరుణ్ పాల్గొన్నారు.

## చోరి కేసులో నిందితుల పట్టివేత



నకిరేకల్, జనవరి 11,ప్రభాతవార్త:

నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో ఈనెల ఏడో తారీఖున చందుపట్ల గ్రామానికి చెందిన వాలకుంట్ల వెంకటేశ్వర్లు అతని ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు బీరువాలో దాచుకున్న బంగారం వెండి ఆవరణంలో దొంగతనం చేయగా దీనిపై అతను నకిరేకల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.దొంగతనం జరిగిన 48గంటల్లో ముగ్గురు దొంగల్ని పట్టుకున్నారు. ఈ ముగ్గురు వేర్వేరు ప్రాంతాలకు సంబంధించిన వారు, వీరు ముగ్గురు వివిధ కేసులలో నల్గొండ జైల్లో పరిచయం అయ్యారు ఇలా పరిచయం అయ్యి ఈనెల ఏడో తారీఖున చందుపట్ల గ్రామంలో దొంగతనం చేశారు. వీరు నుండి హోండా యాక్టివా బైక్ సెల్ ఫోన్స్ గోల్డ్, సిల్వర్ ను ఒక రాడును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీళ్ల దొంగతనం చేసిన బంగారం వెండి వస్తువులను సూర్యాపేటలో అమ్మడానికి వెళుతున్నట్లు సమాచారం రావడంతో వారిని చందంపల్లి స్టేజి వద్ద పట్టుకున్నారు. అంతకుముందు చెవి దిద్దులు కమ్మలు ఒక గోల్డ్ రింగు నలగొండలోని ముత్తూట్ ఫైనాన్స్లో తాకట్టు పెట్టారు. వీరి దగ్గర నుండి మిగతా సొమ్ము రికవరీ చేసుకొని వారిని రిమాండ్ పంపించారు.

## 15న శ్రీరామ సేవాసమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

కట్టంగూర్, జనవరి 11,ప్రభాతవార్త

కట్టంగూర్ పట్టణంలో సంక్రాంతి సందర్భంగా ఆన్లైన్ ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు మూడుదుడ్ల సాయినాథ్ వెల్లడించారు. ఈమేరకు గురువారం సాయినాథ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలిపారు. జనవరి 15న సంక్రాంతి రోజు ఇంటి ముంగిట్లో ముగ్గు వేస్తూ ఒక నిమిషం వీడియోతో పాటు, ముగ్గు పూర్తయ్యాక ముగ్గులతోపాటు ఒక సెల్ఫీ ఫోటోను నంబర్ 9985968176 కు వాట్సాప్ ద్వారా చిరునామాతో పాటు పూర్తి వివరాలను పంపించాలని తెలిపారు. మొదటి బహుమతి రూ.5116, రెండవ బహుమతి రూ.3116, మూడవ బహుమతి రూ.2116, కన్సోలేషన్ బహుమతులు ముగ్గురికి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# గాంధీజీలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు

చండూరు,11జనవరి,(ప్రభాతవార్త):
చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా నిర్వహించారు. పాఠశాల మైదానంలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి ఆటపాటలతో ,విద్యార్థులు హరిదాసు వేష ధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పండుగ మొదటి రోజు ఇంటిముందు రంగవల్లులతో అలంకరించారని, భోగి మంటలు వెలి గించి ఆ మంటల్లో పిడకలు వేసి ఆ భస్మాన్ని నుదటన ధరిస్తే అష్టఐశ్వర్యాలు సిద్ధిస్తా యని, చేదు జ్ఞాపకాలు,పాత వస్త్రాలను భోగి మంటల్లో వేయాలని అన్నారు. రేగుపండ్లను నీటిలో వేసి వాటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని, పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని , అందరికీ శుభం



కలగాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యతో పాటు ఆటపాటల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, వెంకట్‌రావు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఖాన్ నిసార్ ఆసుపత్రిలో ఉచిత ఆరోగ్య శిబిరం

నల్లగొండ అర్బన్, జనవరి 11, (ప్రభాతవార్త):
నల్లగొండ పట్టణంలోని మిర్యాల గూడలోని రాజ్‌నగర్ ఖాన్ (నిసార్) హాస్పిటల్ గురువారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థలు, వ్యక్తులు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కేర్ హాస్పిటల్ నాంపల్లి హైద్రా బాద్ బృందం డా. జాహిద్ కార్డియా



గుండె జబ్బులకు సంబంధించిన బ్లడ్ ప్రెజర్‌ని తనిఖీ చేసి విలువైన సలహాలను అందించారు. 45వ వార్డు కౌన్సిలర్ మహ్మద్ అమీర్ అలీ, రాష్ట్ర మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ నల్లగొండ డాక్టర్ ఏఏఖాన్, గౌరవాధ్యక్షులు ఇంజనీర్ ఎంఏ అజీజ్ అధ్యక్షులు మహ్మద్ మోయిజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యండి అబ్దుల్ అలీమ్, ప్రధాన కార్యదర్శి సుఫియానుద్దీన్ కోశాధికారి ఎంఏ పర్వేజ్ అధనపు ప్రధాన కార్యదర్శి మహ్మద్ అతీక్ లజిస్ట్,కె. ప్రవీణ్‌కుమార్ మార్కెటింగ్ హెడ్ మహ్మద్ అష్ఫాక్ , డిపూన్యటీ మార్కెంటింగ్ వారు తమ సేవలను అంకితభావంతో అందించారు. దాదాపు 100 మందికి పైగా రోగులను పరీక్షించారు. ఈసిజిర్యాండమ్ బ్లడ్ షుగర్, అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ పఠాన్ లతీఫ్‌ఖాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కో ఆర్గనైజర్లు షరీఫ్, నేషనల్ కూలర్స్, జలీల్ హెచ్ కంప్యూటర్స్ లయిక్ అహ్మద్ ఖాన్ ఉచిత శిబిరాన్ని ఆర్గనైజ్ నిర్వహించారు.

# సంక్రాంతి సెలవులకు వెళ్ళేవారు అప్రమత్తంగా ఉండాలి

చిట్యాల, జనవరి 11, (ప్రభాతవార్త):
సంక్రాంతి పండుగకు సెలవులపై వెళ్ళేవారు అప్రమత్తంగా ఉండాలని సిఐ మహేష్ సూచించారు. పండుగ సందర్భంగా సొంత ఊర్లకు దూర ప్రాంతాలకు వెళ్ళేవారు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తమ ఇంటి చిరునామాలు ఫోన్ నెంబర్లు పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలని తెలిపారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్లనమోదు చేసుకొని ఊరెళ్ళిన వారి ఇళ్ళపై నిగాను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు తమ కాలనీలలో మరియు ఇంటి పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాలు



అమర్చుకోవాలని అన్నారు. సిసి కెమెరాలను పనిచేస్తున్నాయని తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఊరు వెళ్తున్నప్పుడు ఇంటిలో విలువైన వస్తువులను పెట్టరాదని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పరాదని, ఊరు వెళ్ళేటప్పుడు పక్కింటి వారికి చెప్పాలని తెలిపారు. దీంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్‌ని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు అనుమానస్పద కొత్త వ్యక్తుల కదలికలపై 100కు డయల్ చేయాలని చిట్యాల పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

# ఘనంగా సంక్రాంతి వేడుక

చండూరు,11జనవరి,(ప్రభాతవార్త):



స్థానిక సన్‌షైన్ పాఠశాలలో సంక్రాంతి పండుగ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ పండుగ విశిష్టతను తెలియజేస్తూ ముఖ్యంగా పిల్లలు పండగను సెలవుల్లో ఇంటివద్ద ఆనందంగా, ఆట పాటలతో గాలిపటాలు ఎగరేస్తూ వైభవంగా, అదేవిధంగా జాగ్రత్తగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుప్పు, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# గడప గడపకు రాములోరి అక్షింతల పంపిణీ

చింతపల్లి (ప్రభాతవార్త):
చింతపల్లి మండలం హోమంతలాపల్లి గ్రామంలో అయోధ్య రామాలయం నుండి వచ్చిన అక్షింతలను పూజలు నిర్వహించి గ్రామంలోని హైందవులు ప్రతి ఇంటింటికి అందజేస్తూ, ఈనెల 22న అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరగనుందని, ఆరోజు సాయంత్రం గ్రామ ప్రజలు ప్రతి ఇంటి ముందు ఐదు దీపాలను వెలిగించి, అక్షింతలను తలపై వేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్కులపల్లి తిరుపతయ్య, జబ్బు మధు, జబ్బు శ్రీశైలం, సురకారపు ప్రసాద్, ఆనంద్ చారి, శివకోటి, జబ్బు మహేష్, శిగ లాలు, శ్రీకాంత్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

చిట్యాల, జనవరి 11, (ప్రభాతవార్త):



మున్సిపాలిటీలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు హరిదాసు, రైతు వంటి సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా విద్యార్థులు వివిధ రకాల వేషాధారణలు వేసి గాలిపటాలు ఎగురవేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల చైర్మన్ బండి వీణ, అనిల్ కుమార్‌రెడ్డి, పోల గోవర్ధన్ ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదలకు వరం : ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల, జనవరి 11, (ప్రభాతవార్త):



కళ్యాణ లక్ష్మి పేదలకు వరం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 73 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రములో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శం అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెల లింగస్వామి, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ, కౌన్సిలర్ జడల పుల్లమ్మ చిన్న మల్లయ్య యాదవ్, బెల్లి సత్తయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పరామర్శ

చిట్యాల, జనవరి 11, (ప్రభాతవార్త):



మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన వడ్డేపల్లి నర్సమ్మ, 11వ వార్డుకు చెందిన ముప్ప అండమ్మలు అనారోగ్యంతో మరణించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి వారి పార్థివ దేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్, సాగర్‌గోవర్ధన్, బెల్లి సత్తయ్య, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**మునగాల, జనవరి 11 ప్రభాతవార్త**

ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీ రామ ప్రాణప్రతిష్ట వేడుకలకు కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం దురదృష్టకరమని శ్రీ కోదండరామస్వామి సేవా సమితి సాంస్కృతిక సామాజిక సేవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కే ంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నిరీక్షణ తరువాత అవాంతరాలు ఎదురైనా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయోధ్య రామ మందిర నిర్మాణం, శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం దేశంలో ఉన్న హిందూ బంధువులందరితో పాటు అన్ని మతాల వారు అన్ని ప్రాంతాల వారు పార్టీలకతీతంగా స్వాగతిస్తున్న తరుణంలో దేశాన్ని ఎన్నో ఏళ్ల పరిపాలించిన జాతీయ పార్టీ నేడు ఒక రాజకీయ పార్టీ రామ మందిర నిర్మాణం గావించిందనే సాకుతో కార్యక్రమానికి దూరంగా ఉండాలని ఆలోచన చేయడం అందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీలు ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల హిందువుల మనోభావాలను అగౌరవపరిచేలా ఉన్నాయన్నారు. ఎవరు అధికారంలో ఉంటే వారు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారని అంత మాత్రాన ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదన్నారు. రామ మందిర నిర్మాణం ఏ ఒక్క సంస్థనో, పార్టీనో వ్యక్తిగతంగా నిర్మించలేదని దేశంలోని ప్రజలంతా తమకు తోచిన విధంగా నిర్మాణానికి సహాయ సహకారాలు అందజేశారన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.




## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం

**కోదాడ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అవార్డులు పొందిన సుమన్ చోట్ల కరాటే అకాడమీ విద్యార్థులకు గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమొంటోలు, షీల్డ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదవుతో పాటు మనోధైర్యం కల్పించేందుకు మార్షల్ ఆర్ట్ ్స, క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు హైద్రాబాద్ వంటి పెద్ద నగరాలకే పరిమతమైన శిక్షణ నేడు కోదాడ పట్టణంలో అందుబాటులో తేవడం అభినంద నీయమన్నారు. కరాటే ఆత ్మరక్షణకు, ఆత్మవిశ్వాసానికి ఎంతో దోహద పడుతుందన్నారు. కోదాడ ప్రాంత విద్యార్థులకు కరాటేలో ఉత్తమ శిక్షణ ఇస్తున్న సుమన్ చోట్ల కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్ను అభినందించారు.

## క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

**మునగాల, జనవరి 11 ప్రభాతవార్త**



గత రెండు రోజుల క్రితం ట్రాక్టర్ అదుపు తప్పి ఫల్టీ కొట్టిన ప్రమాదంలో గాయపడి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కూలీలను గురువారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పరామర్శించారు. ఎవరూ భయాందోళన చెందాల్సి న అవసరం లేదని తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మెడికల్ సూపరింటెండెంట్ మురళీధర్రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పనస విజయ్, దొంగరి అప్పారావు, పనస శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గీత కార్మికులకు లైసెన్స్లు ఇప్పించేందుకు కృషి

**మునగాల, జనవరి 11 ప్రభాతవార్త**



జిల్లాలో అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్స్లు ఇప్పించేందకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. గురువరాం మండల పరిధిలోని రేపాల గ్రామంలో నూతన లైసెన్స్ల కోసం ఏర్పాటు చేసిన గౌడ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల వాఖ మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిల సహకారంతో గీత కార్మికులకు అనిన విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా 45 మందికి కొత్తగా ధరఖాస్తు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గండు శ్రీను, సత్యనారాయణ, జితేందర్, ఉపేందర్, వీరబాబు, రామస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు

**నడిగూడెం, జనవరి 11 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని సిరిపురం గ్రామ ప్రాథమిక పాఠశాల - 2లో గురువారం ముగ్గుల పోటీలను నిర్వ హించారు. విద్యార్థులు రంగు రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. 50 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ విద్యార్థు ల్లో ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసేందుకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.



## కొనసాగుతున్న కార్మికుల శిక్షణ

**నడిగూడెం, జనవరి 11 ప్రభాతవార్త**

మండలంలోని వల్లాపురం గ్రామంలో న్యాక్ సహకారంతో భవన నిర్మాణ కార్మికులకు ఇస్తున్న శిక్షణ కొనసాగుతుంది. శిక్షణ గురువారం 11వ రోజుకు చేరింది. భవనాల నిర్మాణంలో కార్మికులు పాటించాల్సి న మెళకువలు, నైపు ణ్యాలపై అవగాహన కల్పిస్తున్నారు. ట్రెయినర్ కరుణ సాగర్ శిక్షణ ఇస్తూ కార్మికుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బుచ్చిరాములు, రేణుక, కార్మికులు పాల్గొన్నారు.

## ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**కోదాడ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**



అర్హత కలిగిన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో కోదాడ రెవిన్యూ డివిజన్లోని తహసీల్దార్, ఎంపిడివో, ఏఈవో, కళాశాల ప్రిన్సి పాల్స్ కు ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు ఉన్నందున పట్టభద్రుల ఓటర్ జాబితా తయారీకి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రక్రియను ప్రారంభించామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. అన్ని మండల కార్యాలయాల్లో ఫామ్ 18 ఓటు హక్కు నమోదుకు సిద్దం చేశామనా న్నరు. పట్టభద్రుల ఓటు హక్కు నమోదు కోసం విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సాయిగౌడ, ఆంజనేయులు, హేమామాలిని, రవికుమార్, ఎంఈవో సలీం షరీఫ్, ఎస్ఎల్ఎంటి రమేష్, డిఎల్ఎంటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో అనురాగ్ విద్యార్థుల విజయకేతనం

**అనంతగిరి, జనవరి 11 ప్రభాతవార్త**




తెలంగాణ సాంకేతిక విద్యా మండలి వారి ఆధ్వర్యంలో హైద్రాబాద్లోని జవహర్లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ విద్యార్థులకు రెండు రోజుల పాటు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల ప్రిన్సి పాల్ సురేష్కుమార్ డిప్లొమా ఇంచార్జి డాక్టర్ జె. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డిలో ప్రథమ బహుమతి, జావెలిన్ త్రో, ట్రిపుల్ జంప్, వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి, టేబుల్ టెన్నిస్ విభాగంలో ద్వితీయ బహుమతి, సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందించారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కనకయ్య, ధర్మభిక్షం, నాగరాజులను అభినందించారు. కళాశాల కరస్పాండెంట్ పల్లా రాజేశ్వర్రెడ్డి విద్యార్థులను చరవాణిలో అభినందించినట్లు వారు తెలిపారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

**నడిగూడెం, జనవరి 11 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. పండుగ మూడు రోజుల పాటు నిర్వహిస్తుండడంతో ప్రాధాన్యతను తెలియజేశారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. భోగి పళ్ళు, హరిదాసు, చిన్నికృష్ణుడు, గోదాదేవి తదితర వేషధారణల్లో విద్యార్థులు అలరించారు. రంగ వల్లికల పోటీలు, భోగి మంటలు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సి పాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేష్ కోరారు. రంగు రంగులతో వేసిన ముగ్గులు అలరించాయి. కోలాట, నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

**కోదాడ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**



గిరిజన తండాలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలు, రవాణా సౌకర్యం సరిగ్గా లేనిఆ తండాలలోని గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులను నియమించాలని కోరుతూ గురువారం హైద్రాబాద్ కోఠిలోని ఆరోగ్యశాఖ డైరెక్టర్ కార్యాలయంలో డైరెక్టర్ రవీంద్రనాయక్ను కలిసి లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కోట్యానాయక్, రాష్ట్ర కోకన్వీనర్ బర్మావత్ రాజునాయక్, ఉద్యోగ సంఘాల నాయకులు గుగులోతు రామకృష్ణ వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**నల్లగొండ అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులోని ది మాస్టర్ మైండ్ స్కూల్‌లో సంక్రాంతిపండుగ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ముగ్గులపోటీలు, డ్యాన్స్‌లు, పాటలతో ఆకట్టుకున్నారు. ప్రముఖ విద్యావేత్త గుండెబోయిన లింగయ్య పాల్గొని విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన సంస్కృతిలో భాగంగా తెలుగు మాట్లాడే ప్రాంతాలలో రైతులు పండించిన పంట చేతికి వచ్చిన తరువాత సంక్రాంతి పండుగ ఎక్కువ జరుపుకుంటారన్నారు. చిన్నారులు వేసిన ముగ్గులను చూసి అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుండెబోయిన జానయ్య, కరెస్పాండెంట్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ మమత రమేష్, వైస్ ప్రెసిడెంట్ బాలరాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనుపమ, రుచిత, విజయ,నిర్మల, కావ్య, అరుణ జ్యోతి, రమా, సువర్ణ, క్రిష్టఫర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించుకోవాలి

**కేతేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:**



దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎపిజివిబి కేతేపల్లి మేనేజర్ గగ్గినపల్లి అశోక్‌రెడ్డి అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసం తలపెట్టిన వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంలో జరిగిన కార్యక్రమాలలో వారు పాల్గొని మాట్లాడారు. కేతేపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన యాత్రలో ప్రజలకు పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల ఆరోగ్యకేంద్రం, ఐసిడిఎస్‌మండల గ్యాస్ సప్లై సంస్థ, వ్యవసాయానికి డ్రోన్ సిబ్బంది, ఎపిజివిబి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న సంజయ్ దాస్

**చిట్యాల, జనవరి 11, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీ వల కాలుజారి పడిన సంఘటనలో తొంటి ఎముక విరిగి శస్త్ర చికిత్స జరిగి కోలుకున్న సందర్భం గా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో కోడెను కట్టి మొక్కు చెల్లించుకున్నారు.

## సాయిగాయత్రి స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

**మునగాల, జనవరి 11 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ సాయి గాయత్రి స్కూల్‌లో సంక్రాంతి పండుగ వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. పండుగ మూడు రోజుల పాటు నిర్వహిస్తుండడంతో ప్రాధాన్యతను తెలియజేశారు. రంగ వల్లికల పోటీలు, భోగి మంటలు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని పాఠశాల కరస్పాండెంట్ అర్వపల్లి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో సవతి తల్లి ప్రేమ చూపుతున్న పాలకులు

**మర్రిగూడ, జనవరి 11 ప్రభాతవార్త:**

చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో సవతి తల్లి ప్రేమ విడనాడి మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శ్యాంసుందర్‌రావు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో సవతి తల్లి ప్రేమ చూపిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి భూనిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. గురువారం మండలంలోని చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూనిర్వాసితులు, బాధితులు నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం, వెంకేపల్లి, వెంకేపల్లి తండా, శివన్న గూడెం గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ భూనిర్వాసితులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాగా ప్రజలు నమ్ముకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే భూనిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం అందించేందుకు ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనుంజయ, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శివాజీ, జిల్లా నాయకులు దాసోజు భిక్షమాచారి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శివన్నగూడ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరిరెడ్డి, పిట్టల శ్రీనివాస్, యాసా అమరేందర్‌రెడ్డి, రాజేందర్‌నాయక్, అయితగోని వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి మహిళా మండలి వృద్ధాశ్రమంలో ముగ్గుల పోటీలు

**నల్లగొండ అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త:**



సంక్రాంతి పర్వదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలో కలెక్టరేట్ సమీపం లోని నల్లగొండ శాంతి మహిళా మండలి వృద్ధాశ్రమంలో గురువారం వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పిచ్చమ్మ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథులుగా శిశుసంక్షేమ శాఖ కౌన్సిలర్ ఎం.సునీతస్థానిక కౌన్సిలర్ ఫర్జానా ఇబ్రహీం పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మహిళలు రంగురంగుల ముగ్గులతో అలంకరించి సంక్రాంతి పండుగను ప్రారంభిస్తారు. వృద్ధాశ్రమంలో వయసులో పెద్దవారైనప్పటికి ఎంతో చక్కగా రంగులతో పెద్ద ముగ్గులను ఆకర్షనీయంగా వేసినందుకు అభినందించారు. ఈ విధంగా వీరిని ప్రోత్సహించిన నిర్వాహకు రాలు పిచ్చమ్మను ప్రోత్స హించారు. అనంతరం గెలు పొందిన పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. నిర్వాహ కురాలు పిచ్చమ్మ మాట్లాడుతూ ప్రతి పండుగలు వాటి విశిష్టతతో అందరం కలిసికట్టుగాచేసుకొగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో అన్నపూర్ణ, అనసూయ, సుజాత, సునీత,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్య విద్యా మందిర్‌లో సంక్రాంతి సంబురాలు

**చిట్యాలరూరల్, జనవరి 11, ప్రభాతవార్త:**

చిట్యాల మండల చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నాంటాయి. సంక్రాంతి పండుగ వాతావరణానికి సంబంధించిన పూరిళ్ళను అందంగా అలంకరించారు. పాఠశాలలో అందరూ సంక్రాంతి పండుగ ప్రత్యేకతను కళ్ళకు కట్టినట్లు తెలుసుకున్నారు. గొబ్బెమ్మలను తీర్చిదిద్ది, పెద్దపెద్ద రంగవల్లుల మధ్య సంక్రాంతి పొంగలిని పొంగించారు. అనంతరం భోగి మంటలను ఏర్పాటు చేశారు. బాలికలకు ముగ్గుల పోటీలు, బాలురకు గాలి పటాలు ఎగురవేసే పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకట్టుకున్నాయి. పాఠశాల బాధ్యులు బొడిగె రాణిమాట్లాడుతూ దేశ సంస్కృతిక సాంప్రదాయాలను మర్చిపోకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే



భారత పౌరులందరికి పండుగ విశిష్టత తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మునుకుంట్ల వేణు, కోనేటి యాదగిరి, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలవరంలో రంగోలి, సైన్స్ ఫెయిర్

**అనంతగిరి, జనవరి 11 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పాలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ కార్యక్రమంలో భాగంగా రంగోలి, సైన్స్ ఫెయిర్ కార్య క్రమాలను నిర్వహించారు. జన్య ఫౌండేషన్, సువెన్ కంపెనీల ఆధ్వర్యంలో సమ కూర్చిన బోధన, అభ్యాసన పరికరాల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్నటువంటి సైన్స్, గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటయ్య, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటన

**కోదాడ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**



స్థానిక న్యూ విజన్ స్కూల్‌లోని 5వ తరగతి విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా అర్బన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ రాము పోలీసుల చట్టాల గురించి, నేర పరిశోధన, నివేదిక విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పోలీస్ స్టేషన్, లాకప్, ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఛాంబర్‌లను పరిచయం చేశారు. పాఠశాల డైరెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ పోలీస్ డిపార్టుమెంట్ ఎలా పనిచేస్తుందో అవగాహన పెంపొందించుటకు ఇలాంటి క్షేత్ర పర్యటనలు సహకరిసా _యన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీజిలో అలరించిన సంక్రాంతి సంబరాలు

### ...అట్టహాసంగా సంక్రాంతి వేడుకలు

**నాంపల్లి,11జనవరి,(ప్రభాతవార్త):** నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల మైదానంలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి ఆటపాటలతో ,విద్యార్థులు హరిదాసు వేషధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పండుగ మొదటి రోజు ఇంటిముందు రంగవల్లులతో అలంకరింస్తారని, భోగి మంటలు వెలిగించి ఆ మంటల్లో పిడకలు వేసి ఆ భస్మాన్ని నుదటన ధరిస్తే అష్టఐశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలు,పాత వస్త్రాలను భోగి మంటల్లో వేయాలని అన్నారు. రేగుపండ్లను నీటిలో వేసి వాటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని, పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని , అందరికీ శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యతో పాటు ఆటపాటల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ బంధనాదం, సురేష్, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో కానిస్టేబుల్ నజీర్ మృతి

**హాలియా, జనవరి 11, (ప్రభాతవార్త):** హాలియా మున్సిపాలిటీలోని 2వ వార్డు అలీనగర్‌కు చెందిన మహ్మద్ నజీర్ గురువారం గుండెపోటుతో మృతి చెందిన సంఘటన నల్లగొండలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే నజీర్ ఉదయం అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో హుటాహుటీన కుటుంబ సభ్యులు నల్లగొండలోని ప్రైవేటు అస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ వారు మృతి చెందారు. ఒక వైపు కబడ్డీ క్రీడాకారుడిగా రాణించి పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న నజీర్ అకస్మికంగా మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతని భౌతిక కాయాన్ని స్వగ్రామం అలీనగర్ తీసుకువచ్చి తదనంతరం ప్రభుత్వ పరంగా పోలీస్ అధికారులచే గౌరవవదనం చేసి ఘనంగా నివాళులర్పించారు. సాయంత్రం కుటుంబ సభ్యులు, అప్తుల మధ్య అంత్యక్రియలను పూర్తి చేశారు.





**ఎమ్మెల్యే పరామర్శ:** కబడ్డీ క్రీడాకారుడు, పోలీస్ కానిస్టేబుల్ అయిన నజీర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకుందూరు జైవీర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్‌చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులుయడవల్లి నరేందర్‌రెడ్డి, ప్రభాకర్, జూపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**హాలియా, జనవరి 11, (ప్రభాతవార్త):** హాలియాలోని టైం పాఠశాలలో సంక్రాంతి సంబురాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల డైరెక్టర్లుమందా నరేందర్‌రెడ్డి, కత్తి కోటిరెడ్డిలు మొదటి బహుమతి శ్రీలత 1గ్రాం గోల్డ్, రెండవ బహుమతి గాయత్రి 4,016, మూడవ బహుమతి స్పందన 2,516లను అందజేశారు. అదే విధంగా విద్యార్థులు వివిధ వేషాధారణలో పలువురిని అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్యపాఠశాలలో:** హాలియాలోని లక్ష్య పాఠశాలలో సంక్రాంతి సంబురాల సందర్భంగా విద్యార్థులు సీతారామ, లక్ష్మణ, లవకుశ, పలువురి వేషాధారణలో అలరించారు. అదే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు సతీష్, విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**న్యూకిడ్స్ పాఠశాలలో:** హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా డైరెక్టర్‌మనాది శ్రీలత గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్జున, శ్రీను, శైలజ, చాందిని, అమృత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం యువతకు అదర్శం

**హాలియా, జనవరి 11, ప్రభాతవార్త:** స్వామి వివేకానందుని జీవితం నేటి యువతకు అదర్శమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. గురువారం పాఠశాలలో స్వామి వివేకానంద 161 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అధ్యాత్మిక గురువు, భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్డా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లికార్జున్, యాదగిరి,కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కూడారై ఉత్సవం,మహాపూర్ణాహుతి

**హాలియా, జనవరి 11, ప్రభాతవార్త:** హాలియా మున్సిపాలిటీలోని శ్రీ స్వయంభూ వెంకటేశ్వరస్వామి అలయంలో ధనుర్మాస ఉత్సావాలలో భాగంగా గురువారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదే విధంగా గత 11 రోజులుగా జరుగుతున్న అష్టోక్తర సహిత సంద్రసన నారసింహా మూలమంత్ర హోమం మహాపూర్ణహుతిని వైభవంగా నిర్వహించారు. ఈఉత్సావాలలో 108 గంగాల గిన్నెలతో పాయసం నివేదన చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అరుణ, స్వాతి, శోభ, చంద్రకళ, రాజ్యలక్ష్మి, నాగమణి, దేవరకొండ సైదులు, మనాది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి : ఏసీడీపీవో సువర్ణ

**హాలియా, జనవరి 11, (ప్రభాతవార్త):**



అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో సువర్ణ అన్నారు. గురువారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని కొత్తపల్లి పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పాడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్‌విలువలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫిరింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావ లాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని , అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు, నిరక్ష్యరాస్యతపై బాలికలకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, స్కూల్ హెచ్.ఎమ్. విజయలక్ష్మి, జ్యోతి, వెంకటేశ్వర్లు, కురుమారెడ్డి, హేమలత, వాణి, సిడబ్ల్యుటీ వజ్రమ్మ, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరిమే ఉత్సాహం... అదిరే సంక్రాంతి సంబురం


**చిట్యాల రూరల్,జనవరి 11, (ప్రభాతవార్త):**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తుగా చిట్యాల మండల వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలు, పతంగులు పోటీలను నిర్వహించారు. ఈసంద ర్భంగా పాఠశాల ఆవరణలో బాలికలు రంగురంగుల రంగవల్లులు, బాలురు పంతంగులను ఎగురవేసి సందడి చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ వలిగొండ శంకర్, కరెస్పాండెంట్ అరూరిరాజు మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయి నీలు స్వరూప, వలిగొండ సంగీత, సుజాత, స్రవంతి, మాధవి, సుచిత్ర,ప్రవళిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వశ్యానాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,11జనవరి,(ప్రభాతవార్త):**



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ ఎంపిపి నేనవత్ వశ్య నాయక్‌ను గురువారం మండలంలోని గిరిజా నగర్ తండాలో ఆయన నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి జానీ యాదవ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి ,పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ, స్థానిక నాయకులు హరిలాల్ నాయక్, చందర్‌బాబు, ఎర్ర నగేష్,మోతిలాల్ ,వెంకటయ్య,పాండు, తదితరులు ఉన్నారు.

# వెలిమినేడు పిఏసిఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డి





**చిట్యాల రూరల్,జనవరి 11, ప్రభాతవార్త:**
చిట్యాల మండలంలోని వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పిఏసిఎస్) నూతన అధ్యక్షుడిగా ఆగ్రామానికి చెందిన ఏనుగు రఘుమారెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు జిల్లా సహకార అధికారి కిరణ్‌కుమార్ గురువారం నియామక పత్రం అందజేశారు. పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు రుద్రారపు భిక్షంపై 11 మంది డైరక్టర్లు బుధవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో గురువారం పిఏసిఎస్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు డిసిఓ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభించారు. మొత్తం 13 మంది డైరక్లర్లకు గాను డైరెక్టర్ కోనేటి లింగయ్య మృతి చెందగా, మాజీ అధ్యక్షుడు రుద్రారపు బిక్షం గైర్హాజరయ్యారు. దీంతో మిగిలిన 11 మందిలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరక్టర్లు గడ్డం సత్తిరెడ్డి, టేకుల కవిత,మేడి అచ్చమ్మ, మామిడిశ్రీరాములు, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్, బోయపల్లి స్వామి, పిశాటి భీష్మా రెడ్డిలు సమావేశానికి హాజరైనూతన అధ్యక్షుడిగా ఏనుగు రఘుమారెడ్డికి మద్దుతుగా చేతులెత్తి ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. దీంతో నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రశాం తంగా ముగిసింది. ఎన్నిక సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘ టనలు జరగకుండా నార్కట్‌పల్లి సర్కిల్ సిఐ, టి.మహేష్, ఎస్ఐ రవి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రఘుమారెడ్డి ఆసంఘం డైరక్టర్లతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ఆయనకు శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ నూతన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేతోపాటు సంఘం డైరక్టర్లు పార్టీనాయకులు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానన్నారు. అంతకుముందు సర్పంచ్ దేశబోయిన మల్లయ్య పాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినర్సింహ, కొంపల్లి వెంకట్‌రెడ్డి, దేశబోయిన లింగ స్వామితో పాటు పలువురు నాయ కులు రఘుమారెడ్డితో పాటు డైరక్టర్లకు పూలమాలలు వేసి శాలువాలతో సత్క



రించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డిచిన్నవెంకట్‌రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, నాయకులు సామిడి మోహన్‌రెడ్డి, జడల చిన్నమల్లయ్య, ఆవుల యాదయ్య, గార్లపాటి చంద్రశేఖర్, చీమలవీరేశం, ఏర్పుల పరమేష్, నమ్ముల క్రిష్టయ్య, దోర్నాల రామచంద్రం, బుస్సు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదుపై నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన
**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు, వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కు జరుగనున్న ఉప ఎన్నిక కు సంబంధించి ఓటర్ జాబితా రూప కల్పన, ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరణ,పరిష్కారంపై నిబంధనల పాటించాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌లు హేమంత కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్‌తో కలిసి ఏ.ఈ.ఆర్.ఓ లు, తహశీల్దార్ లతో సమావేశం నిర్వహించారు. ఓటర్‌గా నమోదుకు 1 జనవరి 2024 నాటికి 18 సం.లు నిండిన ఓటర్‌లు ఫారం 6 ద్వారా ఓటర్ జాబితాలో నమోదుకు జనవరి 22వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 2 వరకు దరఖాస్తులు విచారణ చేసి ఫిబ్రవరి 8వ తేదీ ఓటర్ తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఓటర్ నమోదుకు జనవరి 21,22 తేదీల్లో అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు,బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ బూత్‌లలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఓటర్‌గా నమోదుకు పారం6, పారం 7 ద్వారా చిరునామా,ఫోటో మార్పు, చేర్పులు, పోలింగ్ స్టేషన్ నుండి పోలింగ్ స్టేషన్ మార్పు,నియోజక



వర్గం నుండి నియోజకవర్గం మార్పు,పారం 8 ద్వారా డుప్లి కేట్,చనిపోయిన ఓటర్ తొలగింపు కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎన్నికలకు ఓటరు జాబితాను ప్రతిసారీ తాజాగా రూపొందించడం జరుగు తుందని, వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి ఓటర్ నమోదుకు అర్హులైన పట్ట భద్రులు ఇది వరకు ఓటర్ గా నమోదైన ఓటర్ లు కూడా కొత్తగా పారం 18 ద్వారా విధిగా ఫిబ్రవరి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఓటరుగా నమోదు అయ్యేందుకు ఓటరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండాలని, 1 నవంబర్ 2023 అర్హత తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 1 నవంబర్ 2020 నాటికి ఓటర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు.అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు డెసిగ్నేటెడ్ అధికారి,గెజిటెడ్ అధికారుల చే ధృవీకరణ చేయాలన్నారు. సాధా రణ ఎన్నికలలో ఓటరుగా నమోదు అయిన వివరాలు అనగా ఎపిక్ నంబర్, పార్ట్ నంబర్ తదితర వివరాలు కూడా ఫారం 18లో తెలపాలన్నారు.ఓటర్ గా నమోదు గురించి ఓటర్‌లకు ఈఆర్‌ఓ., ఏఈఆర్‌ఓ లు అవగాహన కలిగించా లని సూచించారు.ప్రతి వారం నియోజక వర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ జాబితాపై వివరించాలని అన్నారు.ఫిబ్రవరి 24 న ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురణ చేయనున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 24 నుండి మార్చి 14 వరకు అభ్యంతరాలు వుంటే చేసుకో వచ్చని,మార్చి 29 లోగా విచారించి ఏప్రిల్ 4 న తుది జాబితా ప్రచురణ చేయ వచ్చని తెలిపారు.పట్టభద్రుల నియోజకవర్గానికి పట్ట భద్రుల నియోజక వర్గం ఓటర్‌గా నమోదు దరఖాస్తులు ఏ.అర్. ఓ.లుపరిశీలించి నిబంధనల మేరకు నమోదు చేయాలన్నారు.దరఖాస్తులు సక్రమంగా రికార్డ్ నిర్వహణ చేయాలని సూచించారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ తరాల పరమేశ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణను అందించారు.

## ఎస్పిఆర్ పాఠశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

**నకిరేకల్, జనవరి 11,ప్రభాతవార్త**
స్థానిక నకిరేకల్‌లోని ఎస్‌పిఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులకు భోగి పండ్లను పోసి ఆశీర్వదించారు. అలాగే ముగ్గుల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ బి.కన్నయ్యగౌడ్‌చే బహుమతులు అందించారు. అలాగే విద్యార్థులకు సంక్రాంతి పండగ యొక్క ప్రాముఖ్యతను తెలియ జేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, విజినారి శ్రీపతిరెడ్డి,అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు సైదులును పరామర్శించిన ఎమ్మెల్యే

**దేవరకొండ,11జనవరి,ప్రభాతవార్త:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సాక్షి దినపత్రిక విలేకరి కర్నాటి సైదులును గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పరామర్శించారు. ఆయన వెంట ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి జానీ యాదవ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,పిసిసి సభ్యులు జాల నర్సింహారెడ్డి,పార్లమెంటు కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు హరికృష్ణ, ఉన్నారు.

## మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలి

**నార్కట్‌పల్లి, జనవరి 11 ప్రభాతవార్త**



నకిరేకల్ శాసన సభ్యులుగా ఎన్నికైన వేముల వీరేశం మొదటి సారిగా నార్కట్‌పల్లి మండల సర్వసభ్య సమావేశానికి హాజరు అయిన సందర్భంగా చిన్నతుమ్మల గూడెం ఎంపిటిసి ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి ఆయనను శాలు వాలతో ఘనంగా సన్మానించి వారికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న పలు సమస్యలకు పరాష్కారాలను చేపట్టాలని కోరారు.ముఖ్యంగా పెరుగుతున్న కోతుల బెడదను నివారించాలని, వాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.అదే విధంగా పెరుగుతున్న బెల్టు షాపుల ఆగడాలను తగ్గించే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో బెల్టు షాపులు పెరిగిపోవడంతో 10వ తరగతి చదువుతున్న స్కూల్ పిల్లలు కూడా దీనికి అలవాటు పడి తల్లిదం డ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారని ఆరోపించారు. ఇటీవలి గ్రామంలో చోటు చేసుకున్న సంఘటనను తెలుపుతూ తాగిన మైకంలో తల్లిదండ్రులతోనే గొడవకు దిగిన విద్యార్ధి సంఘటనను వివరించారు.గ్రామాలలో బెల్టుషాపులను వెంటనే నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులను ప్రశ్నించిన ఎంపిటిసి

**నార్కట్‌పల్లి, జనవరి 11 ప్రభాతవార్త**
గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ఉన్న పనులను ఎప్పుడు పూర్తి చేస్తారని, ఎన్ని సార్లు అడిగినా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రశ్నించారు నార్కట్‌పల్లి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి.గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్యసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఏఈ ఎన్నిసార్లు విన్నవించినా తమ సమస్యలను పరిష్క రించడానికి చొరవ చూపడంలేదని, ఇప్పుడైనా గ్రామంలో తలెత్తుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.దనిపై ఎమ్మెల్యే, ఎంపిపి స్పందిస్తూ ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్న విషయాలపై వెంటనే స్పందించి సమస్య లను పరిష్కరించాలని ఆదేశించారు.అదే విధంగా ఆన్యాక్రాంత మవుతున్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించి అర్హులకు పంపిణీ చేయాలని కోరారు.



## హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 11 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా డ్రైవర్లకు ఇబ్బందిగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ గురువారం హుజూర్‌నగర్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు ఆందోళన కార్యక్రమం నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయసంహిత 106/2 హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని జనవరి 9నుండి 14వరకు తెలంగాణవ్యాప్తంగా ఆలిండియా డ్రైవర్స్ బంద్, ఆందోళన నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి డ్రైవర్ ఈ బంద్‌కు సహకరించాలన్నారు. ఈ చట్టం వల్ల రోడ్డు ప్రమాదం జరిగితే డ్రైవర్‌కు 10ఏళ్ల జైలుశిక్షతోపాటు రూ.10లక్షల జరిమానా విధించే అవకాశం ఉంటుందన్నారు. ప్రమాదాలు చేయాలని ఎవరు అనుకోరని, ప్రమాదవశాత్తు జరిగితే వాటికి డ్రైవర్లను బాధ్యులను చేయడం దుర్మార్గమైన నిర్ణయమన్నారు. తక్షణమే ఈచట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు గంటపాటు హుజూర్‌నగర్-కోదాడ రహదారిలో ఎన్‌ఎస్‌పి బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని రాస్తారోకో చేస్తున్న నాయకుల ను బలవంతంగా పక్కకు జరిపి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ల యూనియన్ నాయకులు బత్తిని సతీష్, గోపాలకృష్ణ, ఓర్సు అంజి, బత్తుల గోపాలకృష్ణ, కె.అంజి, నాగబాబు, రామకృష్ణ, మహేష్, రైతులు పాల్గొన్నారు.




## దళితబంధు లబ్ధిదారులకు న్యాయం చేయాలి



**తుంగతుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:**

దళితబంధు నిధులను వెంటనే విడుదల చేసి మాకు న్యాయం చేయాలని తుంగతుర్తి మండల దళితబంధు లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరారు. ఐదు నెలల క్రితం రెండవ విడత దళితబంధు పథకానికి దరఖాస్తు చేసుకున్నామని, అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధు మంజూరు చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తమకు రావల్సిన దళితబంధు పథకం డబ్బులు ఇచ్చేలా చూడాలని స్థానిక ఎంపీడీఓ బీమ్‌సింగ్‌నాయక్ గురువారం మండల దళితబంధు లబ్ధిదారులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముందు లబ్ధిదారులను ఎంపిక చేశారని ఎన్నికల కోడ్‌తో నిధులు నిలిచిపోయాయని ఎన్నికల కోడ్ ముందు గుర్తించిన లబ్ధిదారుల ఖాతాలో నిధులను వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దళితబంధు ద్వారా ఆర్థిక వెనుకబడిన కుటుంబాలు, జీవనోపాధికోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దళితబంధు నిధులు మంజూరు చేయించి ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో చింతకుంట్ల మనోజ్, పుల్లూరు పరుశరాములు, జాజుగల్లా అంబేద్కర్, బొజ్జ సాయి, కిరణ్, కొండగడుపుల వెంకటేష్, మిర్యాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు అండగా ప్రదీప్‌రెడ్డి ఫౌండేషన్ సేవలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొనకొండ రమేష్**



**తుంగతుర్తి, జనవరి 11:**

సమాజంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకొండ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రతిజ్ఞ పౌండేషన్ సహకారంతో పాఠశాల విద్యార్థులకు చద్దర్లు, క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మారు పాఠశాలకు వచ్చి పాఠశాలలోని పరిస్థితిని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రస్తుతం విద్యార్థులకు కావలసిన చెద్దర్లు క్రీడా సామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. పాఠశాల సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కటకం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం సర్పంచ్ విజయ్, జటంగి మహేష్, దాచపల్లి నరేష్, అక్కినపల్లి రాములు, లింగరాజు, సందీప్, అశోక్, రంజిత్, పాఠశాల ఎస్‌ఓ మౌనిక, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ ద్వారా సేవకునిగా పనిచేస్తా

**తెలంగాణ ఉద్యమకారుడు ఫౌండేషన్ చైర్మన్ తాడోజువాని శ్రీకాంత్‌రాజ్**



**తుంగతుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఫౌండేషన్ కమిటీ సభ్యుడు అంబటి ప్రసన్న ఇటీవల అనారోగ్యం లింపో ఆపరేషన్ చేసిన సందర్భంగా పరామర్శ చేసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీసీ బిడ్డగా ఎదగడం తట్టుకోలేక నాపైనా నిందలు వేయడం బాధకరమైన విషయం అన్నారు. నేను నిరంతరంగా సేవకుడుగా ఉంటా తప్పు చేయడం జరగదన్నారు. నాపై తప్పుడు కేసులు పెట్టిన భయపడేది లేదు అన్నారు. ఫౌండేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అంబటి రాములు, నియోజకవర్గ కమిటీ సభ్యుడు జైపాల్‌నాయక్, వాసం అభిలాష్, జయకృష్ణ, ఉల్లెందుల వెంకన్నకుమార్, చంద్రశేఖర్, వెంకటేష్, నసీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన ఉత్సవాలకు అజయ్‌కుమార్ ఎంపిక



**మిర్యాలగూడ రూరల్,ప్రభాతవార్త**

ఈనెల 12న స్వామివివేకానంద జయంతి సందర్భంగా కేంద్ర యువజన, క్రీడాశాఖ వారి అధ్వర్యంలో వారం రోజులపాటు జాతీయ యువజన ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, మహారాష్ట్రలోని నాసిక్‌లో 12 నుండి 17 వరకు జరిగే 27వ జాతీయ ఉత్సవాలని ప్రధాని మోదీ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా నుండి మొత్తం ఏడుగురిని ఎంపిక చేయడం జరిగిందని, అందులో మిర్యాలగూడకు చెందిన నేరెళ్ల అజయ్‌కుమార్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో న్యూఢిల్లీలోని నిర్వహించిన అమృత్‌వాడిక, మేరమట్టి మేర దేష్ కార్యక్రమంలో పాల్గొన్న అజయ్‌కుమార్ సేవలు గుర్తించిన కేంద్ర యువజన మంత్రిత్వశాఖ అజయ్‌కు అహ్వానం పంపినట్లు పేర్కొన్నారు.

## విద్యార్థి దశ నుండే చట్టాలు తెలుసుకోవాలి

**మిర్యాలగూడ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**

పాఠశాల దశ నుంచే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ రువ్వా కోటేష్ అన్నారు. జిల్లా ఎస్పి అదేశాల మేరకు గురువారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ మోడల్‌స్కూల్ విద్యార్థులకు ఫోక్సో, ఎంవి, ఈవ్‌టీజింగ్, ఎన్డీపిఎస్, సైబర్ క్రైమ్స్, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ నర్సింహులుగౌడ్, షీటీమ్ సిఐ గోపి, ఎఎస్ఐ తబిత తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధి కొరకు ప్రజలు చైతన్యవంతులు కావాలి

**రాష్ట్ర కో-అర్డినేటర్,డాక్టర్ రమాదేవి**





**మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త**

సమాజ అభివృద్ధి కొరకు ప్రజలు చైతన్యవంతులు కావాలని యాదవ విద్యావంతులవేదిక రాష్ట్ర కో-అర్డినేటర్, డాక్టర్ రమాదేవి అన్నారు. గురువారం స్థానిక యాదవ భవనంలో జంగా(వార్తలక్ష్మణ్) అధ్వర్యంలో రూపొందించిన అఖిలభారత యాదవ సంఘం 2024 కాలమానని స్థానిక కౌన్సిలర్లు మలగం రమేష్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, బిసి ఉద్యోగు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి గుడిపాటి కోటయ్యయాదవ్‌లో కలిసి అవిష్కరించారు. అనంతరం సంఘం పట్టణ అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాలమాని అవిష్కరణతో యాదవ సంఘం సమాజంలో మంచి గుర్తింపు పొందేటట్లుగా కృషి చేసిన లక్ష్మణ్‌యాదవ్‌ను అభినందించారు. యాదవులు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అందుబాటులో ఉన్న అవకాశాల్ని వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. యాదవులలో వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నత స్థానాల్లో ఉన్న వారు సమాజ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మట్టపల్లి సైదులుయాదవ్, అర్జున్‌యాదవ్, వసుల కాశియాదవ్, చిర్ర మల్లయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్‌యాదవ్, లింగరాజు, గంగుల బిక్షంయాదవ్, నందకిశోర్, బచ్చునబోయిన మహేష్‌యాదవ్,పుట్టపాక శ్రీనివాస్, గాలం వెంకన్నయాదవ్, చిలకల మురళీ, కుర్ర లింగయ్యయాదవ్, ఎఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజుయాదవ్, రాయనబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ మక్బుల్ ఆహమ్మద్

**వేములపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను గురువారం స్పెషల్ ఆఫీసర్ మక్బుల్ ఆహమ్మద్ పరిశీలించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తుల ఆన్‌లైన్‌ను ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, తహశీల్దార్ శ్రీనివాస్‌శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని న్ని మండలాల కంటే వేముపల్లి మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.



# రహదారిపై రక్షణ చర్యలు

**పండుగ దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు**

**జాతీయ రహదారిపై జాగ్రత్తలు పాటించాలి**

**రాత్రి ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీస్ శాఖ**

**ప్రభాతవార్త, సూర్యాపేట**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి 65పై పోలీస్ శాఖ రక్షణ చర్యలు చేపట్టింది. రద్దీ పెరగనున్న నేపథ్యంలో గురువారం రద్దీ నియంత్రణ చర్యలను తీసుకున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో వాహనాల రాకపోకలు పెరిగాయి. హైద్రాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వాహనాలు విజయవాడ వైపు వెళ్తుండడంతో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. వాహన చోదకులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే కోరారు. రహదారి వెంట గ్రామాల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 65వ నెంబర్ జాతీయ రహదారి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో ఉండడంతో రెండు జిల్లాల పోలీస్ అధికారులు అప్రమత్తమై ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. రద్దీ దృష్ట్యా హైద్రాబాద్ నుండి విజయవాడకు ఆర్‌టిసి అధికారులు ప్రత్యేక బస్సులు నడుపుతుండడంతో మరింత రద్దీ పెరిగింది. తెలంగాణలో విద్యా సంస్థలకు గురువారం నుండి ఈ నెల 17 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులంతా ఇంటి బాట పట్టారు. దీంతో రద్దీ మరింత పెరిగింది. ప్రయాణీకులతో వాహనాలు కిక్కిరిసిపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే వాహన చోదకులు జాగ్రత్తలు పాటించాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. అతి వేగంతో, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దని సూచిస్తున్నారు. దూర ప్రయాణం చేయడంతో అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వాహనాలను కండిషన్‌లో ఉంచాలన్నారు. చలి ప్రభావం, పొగ మంచు రోజు రోజుకు



తీవ్రమవుతుంది. పొగ మంచు కారణంగా రహదారులు కనిపించడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాత్రి ప్రయాణంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులు కోరుతున్నారు. అత్యవసర సమయాల్లో అధికారులను, డయల్ 100ను సంప్రదించి సహాయం పొందవచ్చు. రోడ్డు పక్కన అనధికారకంగా ఎక్కడ పడితే అక్కడ వాహనాలు ఆపకుండా పోలీస్ సిబ్బంది చర్యలు చేపట్టింది. భారీ వాహనాలు ఒక క్రమంలో వెళ్లాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని పోలీస్ అధికారులు ఆదేశించారు. జాతీయ రహదారి వెంట వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలంటున్నారు. తప్పుడు మార్గంలో వాహనాలు, పశువులను తీసుకెళ్లడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున గుర్తించాలంటున్నారు.

అంతే కాకుండా పోలీస్ సిబ్బంది రోడ్లపై గస్తీ నిర్వహిస్తుంది. పెట్రోలింగ్ సిబ్బంది కూడా విధులను కొనసాగిస్తుంది. తప్పుడు మార్గంలో వాహనాలను నడిపినా, రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపితే కేసులు నమోదు చేస్తున్నారు. నిత్యం వాహనాల తనిఖీలు చేపడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించేందుకు పోలీస్ శాఖ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. జాతీయ రహదారిపై నిత్యం పెట్రోలింగ్, వాహనాల తనిఖీ కొనసాగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఈ నెల 17 వరకు జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రయాణానికి, ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా...జాగ్రత్త...!





**పండుగ వేళ చోరీలు జరిగే అవకాశం**

**ఆభరణాలు, నగదు ఇంట్లో ఉంచుకోవద్దు**

**ప్రజలకు పోలీసులు సూచనలు**

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగకు సొంతూళ్ళకు వెళ్ళే ప్రజలు పలు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈనెల 12 నుండి 17 వరకు విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే ప్రజలు మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పర్వదినానికి ఎక్కువ శాతం మంది ఇంటికి తాళం వేసి బంధువుల ఇళ్ళకు, స్వగ్రామాలకు విహారయాత్రలకు బయలుదేరుతారు. దొంగలు ఇదే అదునుగా భావించి తాళం వేసిన ఇళ్ళలో చోరీలకు పాల్పడి దొరికినకాడికి దోచుకొని పరారవుతుంటారని పోలీసులు చెబుతున్నారు. ఊర్లకు వెళ్ళే ప్రజలు తమకు సమాచారం అందిస్తే ఆ ఇళ్ళపై నిఘా పెడుతామని నార్కట్‌పల్లి సర్కిల్ సిఐ టి. మహేష్ ప్రభాతవార్తతో తెలిపారు. ఇలాంటివి జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు.

ఊరెళ్లే వారికి పోలీసులు సూచనలు ఇలా...

1. దూర ప్రాంతాలకు వెళ్ళేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను పోలీసులు మీ వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేసుకొని ఊరెళ్ళినవారి ఇండ్లపై నిఘా ఏర్పాటు చేస్తారని తెలిపారు.

2. ప్రజలు కాలనీలు, ఇండ్లు, పరిసరాలలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. పనిచేయకపోతే సరిచేసుకోవాలి.

3. ఊళ్ళకు వెళ్ళే వారు తలుపులకు తాళాలు కనిపించకుండా వేయాలి, అడ్డుగా తెర వేయాలి.

4. బంగారం, వెండి వంటి విలువైన వస్తువులను, నగదు ఇళ్ళలో పెట్టకండి బీరువాలో మాత్రం అసలు ఉంచకూడదు. బ్యాంకులో, లాకర్‌లో దాచుకోవడం మంచిది.

5. పక్కింటివారికి చెప్పి వెళ్ళడం, గదిలో, వరండాలో లైటు వెలిగేలా ఏర్పాటు చేసుకోవాలి.

6. బంధువులు, స్నేహితులు ఎవరో ఒకరు వచ్చి రోజు చూసి వెళ్ళేలా పగటిపూట లైట్లు ఆర్పి, చీకటి పడగానే మళ్ళీ వేసేలా ఏర్పాటు చేసుకోవాలి.

7. దినపత్రిక వేసుకునే అలావాటు ఉన్నవారు వాటిని అలాగే ఉంచితే ఇంట్లో ఎవరూ ఉండటం లేదన్న విషయం తెలిసిపోతుంది. అందుకే రోజు దినపత్రికలు వేసేవారిని, పాలు పోసేవారిని రావొద్దని చెప్పాలి.

8. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి తమ ఇంటి పరిసరాలను గమనించాలని కోరాలని సూచించారు.

9. విలువైన వస్తువుల సమాచారాన్ని వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

10. ఇంటి బయట మహిళలు ముగ్గులు వేసేటప్పుడు మెడలోని నగలు జాగ్రత్తగా ఉంచుకోవాలి. అనుమానస్పద,కొత్త వ్యక్తుల కదలికలను గమనించి వెంటనే 100నెంబర్‌కు ఫోన్ చేయాలి.

**అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలి : టి.మహేష్,సిఐ నార్కట్‌పల్లి సర్కిల్**

ఎక్కువ రోజులు ఊరు విడిచి వెళితే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. ఇంట్లోవారు ఊరెళ్లారనే అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాళం వేసి పరదాలు, కర్టన్లు వేస్తే తాళాలు కనబడకుండా ఉంటాయి. విలువైన ఆభరణాలు, నగదు వెంట తీసుకెళ్ళాలి. లేదంటే బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం అవుతుంది. అనుమానస్పద వ్యక్తులు కాలనీల్లో సంచరిస్తుంటేపోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలి. ప్రజలు అత్యవసరాల్లో 100నెంబర్ లేదంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

**రాత్రివేళ గ్రామాల్లో గస్తీ పెంచుతాం: ఇరుగు రవి, ఎస్ఐ చిట్యాల**

పండుగకు ఇంటికి తాళం వేసి ఊరెళ్ళేవారు తప్పనిసరిగా వీలు చేసుకొని తమ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో వివరాలు అందజేయాలి. ఒకవేళ ఈ అవకాశం లేకుంటే తమ ఇంటి చిరునామాలను మా చరవాణి నెంబర్లకు ఎస్ఎంఎస్ లేదా ఫోన్ చేసి చెప్పాలి. వారి ఇళ్ళపై ప్రత్యేక నిఘా వేసి రాత్రి పూట గస్తీ పెంచుతాం దీనికి ప్రజలు సహకరించాలి.

# పోస్టాఫీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్**



**గరిడేపల్లి,జనవరి 11 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల్లో తపాలశాఖ అమలుచేస్తున్న వివిధ రకాల సేవలు ప్రజలకు ఎంతో మేలు చేసేవిధంగా ఉన్నాయని గరిడేపల్లి ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కల్మల్‌చెర్వు రోడ్డులో ఉన్న తపాలశాఖ కార్యాలయం వద్ద గురువారం జరిగిన డాక్ కమ్యునిటి డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పోస్టాఫీస్ ద్వారా పించన్లు, ఉపాదిహామి పథకం డబ్బుల పంపిణి,జీవితభీమా, చిన్నమొత్తాల పొ దుపులాంటి సౌకర్యాలు గ్రామీణ ప్రజలకు వరంలా మారాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తపాల శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తపాలశాఖ సబ్‌డివిజన్ అధికారి సందీప్ మాట్లాడు తు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో డాక్ కమ్యునిటి కార్యక్రమాన్ని గ్రామగ్రామాన నిర్వహిస్తున్నామని తెలిపా రు. దీంతో ప్రజలకు మరింత చేరువగా తపాల సేవలను తీసుకెళ్లవచ్చన్నారు. కేవలం 520 రూపాయల తక్కువ ప్రీమియంతో 10లక్షల ప్రమాదభీమా అందచేస్తున్నట్లు తెలిపారు.తపాలశాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను ఉపయోగించుకుని ఎలాంటి లబ్ది పొందవచ్చనే విషయంపై ఆయన వివరించారు. కార్యక్రమంలో గరిడేపల్లి సర్పం చ త్రిపురం సీతారాంరెడ్డి, ఎస్పీఎం డి.చందులాల్, మెయిల్ ఓవర్సీస్ కోటయ్య, డాక్ సేవక్స్, గ్రామీణ ప్రాంతాల పోస్టుమాస్టర్లు, అసిస్టెంట్ పోస్టుమాస్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదల ముఖ్యం

**సీనియర్ వైద్యుల డాక్టర్ జాస్తి సుబ్బారావు**

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 11 ప్రభాతవార్త:**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం జరిగిన పుస్తక ఆవిష్కరణ ప్రారంభ సభలో ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడు తూ విద్యార్థులు ప్రతినిత్యం క్రమశిక్షణతో ఉండాలని, శ్రద్ధ, పట్టుదలతో చదువుకోవాలని, ఉన్నత స్థానానికి ఎదగాలని, క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదల ముఖ్యమని అన్నారు. మత్తు పదార్థాలకు, సెల్‌లకు దూరంగా ఉండాలని, దురలవాట్లు లేకుండా మంచి అలవాట్లతో ఉంటూ భవిష్యత్‌ను సాధించాలని, విద్యార్థులను ఆశీర్వదించారు. ఇక్కడ పాఠశాల వాతావరణం చూడముచ్చటగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులతో విద్యార్థులు శ్రద్ధతో వినయ విధేయలతో మంచిగా ఉన్నారు.

తాను మళ్లీ జన్మిస్తే ఇక్కడే ఇదే పాఠశాలలో చదువుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు. విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి అనేక సలహాలు,సూచనలు ఇచ్చారు. విద్యార్థులు రాసిన 33 కథలతో ఊహలకే రెక్కలువస్తే అనే పుస్తకాన్ని హర్షధ్వానాల మధ్య ఆవిష్కరించారు. సీనియర్ తెలుగు పండితుడు భరతారావు మాట్లాడుతూ పవిత్రమైన పుస్తకాన్ని తనకే అంకితం చేయడం ఆశ్చర్యంగా ఆనందంగా ఉందని, అంకితం అనే విషయం గురించి వివరించారు. తాను అనేక పుస్తకాలను అంకితం చేశానని, ,ఇంతవరకు ఎవరి నుండి నేను అంకితం పొందలేదని గుర్తు చేశారు. విద్యార్థులను ఆశీర్వదించి ఉపాధ్యాయులను అభినందించారు.. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు పొనగండ్ల నారపురెడ్డి, ఉపాధ్యాయులు జానకిరామ్, హేమలత, హమీదా, వెంకటేశ్వర్లు, ఖాన్, నరసి ంహారావు, శాంతి, మధుసూదన్‌రెడ్డి, గురుస్వామి, శ్రీనివాస్, శివకుమార్, రమేష్, పద్మతోపాటు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్,11జనవరి,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని పాఠశాల ప్రధానోపాద్యాయులు , మండల విద్యాశాఖ అధికారి ఎన్.రవి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ధశరథరామారావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగఆదన్ని బలోపేతం చేయాలని, అంతరాలు లేని విద్యను అందించాలని , దానికై కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని,స్కావెంజర్స్‌ను నియమించాలని, ఖాళీగా ఉన్న ఉపాద్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, జానీ షరీఫ్, భిక్షం, పాఠశాల ఉపాద్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆధర్శపాఠశాలలో విద్యాభ్యాసానికి ధరఖాస్తుల ఆహ్వానం

*పెన్‌పహాడ్,11జనవరి,ప్రభాతవార్త:*



ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆంగ్లమాధ్యమంలో విద్యను అభసించడానికి ఆసక్తి గల విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రమీల కోరారు. గురువారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ఈ నెల 12నుండి ఫిబ్రవరి 22వరకు 6వ ధరకాస్తు చేసుకోవాలని, ఎప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహింబడుతుందని, అదేవిదంగా 7నుండి 10వ తరగతి వరకు గల ఖాళీలకు ధరఖాస్తు చేసుకోవాలని,వారికి కూడా అదే తేదీన పరీక్ష నిర్వహించబడుతుందని, అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విశాలమైన భవనంలో కార్పోరేట్ స్థాయి విద్య ఉత్తమ ఉపాద్యాయులతో అందించడం జరగుతుందని , వివిద పోటీ పరీక్షలకు సైతం ప్రతి సంవత్సరం విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో సంబదిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు టిఎస్ మోడల్ పాఠశాల అనాజిపురం, పెన్‌పహడ్,9133033320,7981046143 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్

*నూతనకల్,11జనవరి,ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన నాగార్జున హైస్కూల్ కరస్పాండెంట్ , జర్నలిస్టు మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ గురువారం మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని సూరరపు భారతమ్మ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిదంగా మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కట్టోజు భిక్షం, చింతలపల్లి బక్కయ్యలు మృతి చెందగా, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడినడ, సర్పంచులు తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి , గుంఉ సత్యనారాయణ, మరాటి రామస్వామి, బొల్లెపల్లి అశోక్, గోరుకంటి ఉషారామ్ కిషన్‌రావు, ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు కట్ట మల్లారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, సైదులు , తీగల మల్లారెడ్డి, బోడ్డుపల్లి, అంజయ్య, సురిగి రామచంద్రయ్య, రహీం, పాషా, లింగాల రామచంద్రయ్య,పసుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పధం అలవర్చుకోవాలి

*మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త*



దివంగత ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్పతినాయక్ స్ఫూర్తితో ప్రతి ఉపాధ్యాయులు సేవా దృక్పధం అలవర్చుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) కోరారు. గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ప్రచారపత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బాలాజీనాయక్, ట్రస్ట్ చైర్మన్ పానుగోతు గోపినాథ్, సభ్యులు డాకునాయక్, అజయ్, విజయ్, జీవన్, పద్మ, గద్దెల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 11 ప్రభాతవార్త*




నూతన విద్యా విధానం 2020 రద్దు కోరుతూ పిడిఎస్‌యు అధ్వర్యంలో ఫిబ్రవరి 3న చేపట్టిన ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, పిడిఎస్‌యు రాష్ట్ర బాధ్యులు ఇందూరు సాగర్, జిల్లా కార్యదర్శి పోలే పవన్‌లు కోరారు. గురువారం మిర్యాలగూడ ప్రచారంలో వారు మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఎయిడెడ్ సంస్థలకు నిధులు అపి ప్రైవేట్ విద్యను ప్రోత్సాహించడం నూతన విద్యావిధానంలో భాగమేనన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కె.మురళి, ఎస్.ప్రశాంత్, అర్.రాజు, డి.సుధాకర్, మధు, రత్నాకర్, రాంబాబు, నరేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో జారిపడి వ్యక్తి మృతి

*మిర్యాలగూడ క్రైం, జనవరి 11 ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు బావిలో జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం మిర్యాలగూడ మండల పరిధిలో వెలుగు చూసింది. రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామానికి చెందిన కుంటిగొర్ల రమేష్(40) బుధవారం రాత్రి గ్రామ శివారులో గల బావి ఒడ్డున కూర్చొని మద్యం తాగుతుండగా అతని మొబైల్ ఫోన్ కిందపడింది. దాన్ని తీసుకునే ప్రయత్నంలో అదుపుతప్పి జారి బావిలో పడిచనిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




## ఆదర్శపాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ముగ్గులు,పంతంగుల పోటీలు

*పెద్దఅడిశర్లపల్లి,జనవరి11,ప్రభాతవార్త:*



మండలంలోని దుగ్యాల తెలంగాణ ఆదర్శపాఠశాలలో ప్రిన్సిపాల్ మల్లేష్ ఆద్వర్యంలో గురువారం నాడు ముందస్తుగా ఉపాద్యాయులు, విద్యార్ధులతో క లిసి సంక్రాంతి సంబరాలను జరుపుకోవడం జరిగింది,ఈ సంద ర్భంగా పాఠశాల వి ద్యా ర్థులకు గాలి పంత ంగులు. ముగ్గుల పో టీలను నిర్వహించారు,పోటీలలో గెలుపు పొందిన విద్యార్ధులకు పాఠశాల ప్రదాన ోపాద్యాయుల మల్లేష్ చేతుల మీదగా బహుమతులను అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు వెంకటయ్య, హాస్సె న్,ర జిత ,కృష్ణయ్య,సైదానాయక్,వెంకటరమణ,సౌజన్య,రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా కొనసాగుతున్న మాంటిసోరి స్కూల్ ఆగడాలు

### విద్యార్ధిని వాతలు వచ్చేలా కొట్టిన టీచర్ తీసుకోవాలని పలువురు డిమాండ్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ప్రైవేట్ స్కూల్ ఆగడాలు ఆగకపోగా మితిమీరుతున్నాయి. గురువారం పలువురు పేరెంట్స్ విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం, ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రేమ్ కుమార్ అనే టీచర్ వాతలు వచ్చేలా కొట్టడంతో సదరు పేరెంటుతో పాటు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే తమ తప్పును ఎలాంటి జంకు లేకుండా సమర్ధించుకుంటున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, యాజమాన్యం డబ్బుల వసూలే ప్రధానంగా వ్యవహార శైలి మాట్లాడే విధానం ఉంది. దీంతో పలువురు పేరెంట్స్ తమ సహనాన్ని కూడా కోల్పోయి తీవ్రంగా దుర్భాషలాడారు. అయినప్పటికీ ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యం విలేకరులకు కూడా స్పందించలేదు. విలేకరులు పాఠశాలలోనికి రావద్దంటూ బోర్డును కూడా ఏర్పాటు చేశారు. ఎస్ఎస్సి పరీక్ష ఫీజు రూ.125 బదులు రూ.700 విద్యార్థుల నుండి బస్సులు చేశారు. సరిగా ఫిట్నెస్ లేని బస్సులు నడిపించడం, పిల్లలతో కూలీ పనులు చేయించడం, ప్రధానోపాధ్యాయురాలు అబద్ధాలు ఆడడం, పిల్లల్ని ఆకారణంగా బెదిరించడం, పేరెంట్స్ పట్ల పేరెంట్స్ కమిటీలతో ధనర్జన చేయడం, జర్నలిస్టు అధికారులపై ఆరోపణలు అభాండాలు వేయడం ఇలా చెప్పుకుంటూ పోతే కేవలం వ్యాపార సంస్థగా మాంటిసోరి స్కూల్ కొనసాగుతుందని పేరెంట్స్ ఆధారాలతో చెబుతున్నారు. ఈ విషయంపై చర్య తీసుకొని పాఠశాల యాజమాన్యంపై ప్రధానోపాధ్యాయురాలపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

### సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

*పెన్‌పహాడ్,11జనవరి,ప్రభాతవార్త:*

మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యస్తున్న 10వ, ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాఠశాలను విడిచి ఉన్నత చదువులకు వెళుతున్న సందర్భంగా పాఠశాలలో గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ విద్యాసంవత్సరంలో తోటి విద్యార్థులు, ఉపాద్యాయులతో చూపిన ప్రేమ అభిమానాలను శోక తప్త హృదయంతో వెల్లడించారు. అనంతరం ప్రిన్సిపాల్ జి.ప్రమీల మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి పాఠశాలకు , మండలానికి, తల్లిదండ్రులకు ,గురువులకు పేరు తేవాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

వలిగొండ ప్రభాతవార్త:

వలిగొండ మండల కేంద్రంలో ట్రాన్స్ఫర్మర్ రిపేరిగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యవర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశంలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వలిగొండ మండలం జిల్లాలోని 37 గ్రామపంచాయతీలతో కూడి పెద్ద మండలంగా ఉందన్నారు. ఈ ప్రాంత రైతులందరూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, ట్రాన్స్ ఫార్మర్లు పాడైపోయినప్పుడు రామ న్నపేట, భువనగిరి ప్రాంతాలకు వెళ్ళి వస్తుందని, దీంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం స్థానిక మండల, జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని వలిగొండ మండల కేంద్రంలో గల సబ్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంత రైతుల ఇబ్బందిని వెంటనే తొలగించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండె కిష్టయ్య, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు మంగ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద గురువారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 500 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొరుపల్లి సత్యనారాయణ, నంగునూరి కృష్ణమూర్తి, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్త జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, బెజుగం చంద్రశేఖర్, పుల్లూరు శ్రీను, బుడుమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం నాగభూషణం, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న



పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.

# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ఆలేరు నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్యుల అభినందన, సన్మాన సభ

రాజాపేట ప్రభాతవార్త:

ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఈనెల 16వ తేదీన ఆలేరు నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్యులు అభినందన సత్కార సభను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం రాజాపేట మండలంలో రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం, కోశాధికారి గంగిశెట్టి శివశంకర్‌ల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈనెల 16వ తేదీన యాదగిరిగుట్టలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి ఆర్యవైశ్య మహిళా విభాగం కోశాధికారి కల్వ సుజాత హాజరవుతున్నట్లు నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులు ఉదయం 11 గంటల వరకు కుటుంబ సభ్యులతో సహ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల శివ నాగేందర్, బెజుగం శివకుమార్, నువ్వుల



రమేష్, చందా సాయిబాబా, చెందిన కోకల రవి, తడక వెంకటేశం, రాజాపేట మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి జీవితం స్ఫూర్తిదాయకం

గరిడేపల్లి,జనవరి 11 ప్రభాతవార్త

సావిత్రిబాయి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని, విద్య,మానవీయ విలువలను పెంపొందించిన ఆమె ఉపాధ్యా య లోకానికి ఆదర్శనీయమని కీతవారిగూడెం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ముప్పాళ్ల సువర్ణ,ఎస్టియు రాష్ట్రనాయకులు కెవి సత్యనారాయణలు అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కీతవారిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఇందిర రాష్ట్ర ఉపాధ్యాయని అవార్డు పొందిన సందర్భంగా గురువారం జరిగిన సన్మాన కార్య క్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఉపాధ్యాయులు సావిత్రబాయి ఆశయాలను ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాల్సి న బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ చాంద్‌మియా మాట్లాడుతు అవా ర్డులు ఉపాధ్యాయుల బాధ్యతను మరింత పెంచుతాయని తెలిపారు. విద్యా సామర్థ్యాలు పెంచడంలో యువ ఉపా ధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. నేటి సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. మండల ఎస్టియు అధ్యక్షులు సత్తూరి బిక్షం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కీతవారిగూడెం హెడ్మాస్టర్ ఉమ, ఎస్టీయు ప్రధాన కార్యదర్శి గొరె నాగరాజు, జిల్లా నాయకులు పొలూరి అంజయ్య, ఉపాధ్యాయులు వీరస్వామి, స ద్రునాయక్, రమేష్,పి.వీరస్వామి, నర్సి రెడ్డి, రఫీ, సంధ్య, మంగమ్మ, రాజ్యలక్ష్మి, చంద్రకళ, నాగలక్ష్మి, మైథిలి, సుజాత, జ్యోతి, నాగమణి, శైలజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# స్కూల్ విద్యార్థులకు పేట్లు గ్లాసుల పంపిణీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మైలారిగడ్డ ప్రైమరీ స్కూల్‌లో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా విద్యార్థులకు బిజెపిఎం జిల్లా కార్యవర్గం సభ్యులు ఎరుకల చైతన్య పేట్లు గ్లాసులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ నాయకులు చిత్తర్ల కృష్ణ గౌడ్, ఉపాధ్యాయులు, సంతోష్ కుమార్, భరత్, నళిని, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీ క్యాలెండర్లు రైతులకు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మిల్క్ సెంటర్‌లో గురువారం మదర్ డైరీ నూతన సంవత్సర క్యాలెండర్ పాడి రైతులకు అందజేశారు. సంక్రాంతి కానుకగా రూ.1 ప్రోత్సాహం అంద చేయవలసిందిగా రైతుల పక్షన చైర్మన్ గాండ్ల నరసింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల మల్లయ్య, కాకర్ల రామచందర్, పూసరాజు, దార్ల రాజు, గౌటే సాయి, సిరిపంగా శంకర్, మ్యాక సిద్దులు, ఉపేందర్, చర్మలపల్లి నాగరాజు, మ్యాక మల్లేశం, రేగు అనిల్ కుమార్, మ్యాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో డాటా ఎంట్రీని పరిశీలించిన జెడ్పీ సీఈఓ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీని జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి పరిశీలించారు. డాటా ఎంట్రీ నిర్వహణ పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సకాలంలో టార్గెట్ పూర్తి చేయడం పట్ల ఎంపీఓ దినకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎలాంటి తప్పులు దొరలకుండా డాటా ఎంట్రీ చేయాలని తెలిపారు.

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఫోటోతో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను దత్తాయపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా నాయకుడుగా కాకుండా ఒక ప్రజా సేవకుడిగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వీసం రాజయ్య, వార్డు సభ్యులు జేరిపోతుల చంద్రయ్య, కో ఆప్షన్ సభ్యుడు దేవరప్పల బాలయ్య, ఓబీసీ విభాగం జిల్లా కో ఆర్డినేటర్ దేవరప్పల ఐలయ్య, పాల సంఘం చైర్మన్



జిట్ట కిషన్ యాదవ్, యువజన దానబోయిన నవీన్, మాజీ ఉపసర్పంచ్ దానబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని విశ్వభారతి గ్లోబల్ స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ముగ్గులు వేసి పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నందిల రాజుగౌడ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, బాలకృష్ణ, సంతోషి, రాదా, శైలజ, రాజేశ్వరి, లావణ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూరిభా గాంధీ పాఠశాలకు వస్తువుల విరాళం

తుర్కపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల ప్రభుత్వ కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో డా.తిరునగరి రంగయ్య మాజీ గవర్నర్, డా.పెంపల్ల బుచ్చిరెడ్డి చైర్మన్, మెంబర్షిప్ ఎక్స్టెన్షన్ జోన్ 2 డాక్టర్ పద్మజ సంతాన సాఫల్య కేంద్రం భువనగిరి, అప్పిగూడ, అల్లె నరేష్, సాయితేజ, ఫర్నిచర్ భువనగిరి వారల సౌజన్యంతో రూ.18,500ల విలువ గల హౌహుజ సౌండ్ బాక్స్, రూ.37,500 విలువ గల స్పోర్ట్స్ కిట్స్, రూ.25వేల విలువ గల సిమెంట్, రూ.4500 విలువ గల 10 ప్లాస్టిక్ చైర్స్, రూ.5500 విలువ గల ఆలమారాను విద్యాలయ ప్రిన్సిపల్ అనితకు అందజేశారు. ఈ సందర్భంగా డా.తిరునగర రంగయ్య మాట్లాడుతూ .. సమాజ సేవలో రోటరీ క్లబ్ సేవలు ముందున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కలకొండ నిమ్మయ్య, అసిస్టెంట్ గవర్నర్ గద్దం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి చైర్మన్, రోటరీ ఫౌండేషన్ జోన్ 2 కోశాధికారి గుమ్మల మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పడాల ముత్యాలు హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

తుర్కపల్లి, జనవరి 11, ప్రభాతవార్త :




తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్‌లో గురువారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

వలిగొండ ప్రభాతవార్త:



యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఏదుళ్లగూడెం స్టేజి వద్ద ఏజె ఆ ఫౌండేషన్ సౌజన్యంతో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీడల్లో మొదటి బహుమతి సాధించిన లింగరాజు పల్లి జట్టుకు రూ.15,116 షీల్డ్‌ను అందించారు. ద్వితీయ బహుమతి రూ.10,116 షీల్డ్ పహిల్వాన్ పురం జట్టుకు అందజేసి ఆయన మాట్లాడుతూ.. యువతకు క్రీడల వాళ్ళ దేహ దారుఢ్యం పెంపొందుతుందని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని, ప్రతి క్రీడా కారుడు గెలుపుకు కృషి చేయాలని ఆయన అన్నారు. క్రీడలతో చెడు అలవాట్లకు దూరం అవుతారని, యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## స్వీపర్‌ల సమస్యలను పరిష్కరించాలని విప్‌కు వినతి

ఆలేరు, జనవరి 11, ప్రభాతవార్త :



ఆలేరు నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లుగా పనిచేస్తున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు కమ్మంపల్లి శ్రీరాములు, అధ్యక్షుడు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డెమన్ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వివేకానందునిని ఆదర్శంగా తీసుకోవాలి

### -బండి రాజుల శంకర్

ఆలేరు, ప్రభాతవార్త :



విద్యార్థులు స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని శ్రీరామకృష్ణ విద్యాలయం ప్రిన్సిపల్ బండి రాజుల శంకర్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలో గురువారం వివేకానంద జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. విద్యార్థులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని విద్యాభ్యాసం చేయాలని తెలిపారు. విద్యార్థులకు, యువకులకు స్వామి వివేకానంద ఆదర్శమని వివేకానంద మాటలను ఆచరించిన వారు తప్పనిసరిగా జీవితంలో తాము అనుకున్నది సాధించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేష్, ఆచార్యులు జూకంటి సిద్దులు, నారగోని భీమేష్, బొడ్డు రమేష్, గుగిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, గుండు లలిత, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయభవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, ఎనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 108 గంగాళములతో కుడారై ఉత్సవం

## వేలాదిమంది భక్తులతో కిక్కిరిసిన దేవాలయం

మేళ్లచెరువు జనవరి 11 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్స వ కార్య క్రమాల్లో భాగంగా 108గంగాళముల కుడారై ప్రసాదముల ఉత్స వం అత్యంత వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులతో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం కిక్కిరిసింది. గోవిందనామ స్మరణతో ఆలయమంతా మారో మ్రగుతూ కళకళలాడింది. అభిషేకములు, కుంకుమార్చనలు, సప్తహారతులు, దైవనా మస్మరణ, భజనలు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఊటూకూరి లక్ష్మిపతి శ్రీదేవి, వెంకటేశు సుష్మిత దంపతులు పూజాపీటలపై ఆశీనులయ్యారు. సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి



వాసుదేవాచార్యులు ఉ త్స వ కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి

### - వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం
### -ఆర్థిక సలహాదారు, ఇన్ఫర్మేషన్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్‌కె.జెన్న



నేరేడుచర్లటౌన్ జనవరి 11 ప్రభాతవార్త

దేశంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని ఇన్ఫర్మేషన్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రిన్సి పల్ సెక్రటరీ, సీనియర్ ఆర్థిక సలహాదారు ఆర్‌కె.జెన్న అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయమని, ప్రభుత్వ పథకాలు పొందనివారికి అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సంకల్పయాత్ర ప్రధానమంత్రినరేంద్ర మోడీ ఆగస్టు 15న ప్రారంభించారని పేర్కొన్నారు. భారతదేశం 2047వ సంవత్స రానికి సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించాలని ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం సభలో ప్రజలకు బ్యాంకులు అందించే సేవలు, డిఆర్‌డిఏ రుణాలు, ప్రధానమంత్రి కిసాన్‌పథకం, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, రైతులు తక్కువ పెట్టుబడితో ఆధునిక వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడి పొందే విధానంపై పలువురు అధికారులు సూచనలు చేశారు. మొదట మోడీ గ్యారంటీ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజి అధ్యక్షతన వహించగా, ఎస్‌బిఐ మేనేజర్ ఫణికుమార్, డిపిఎంలు లక్ష్మినారాయణ, రత్తయ్య, వైద్యాధికారులు కళ్యాణ్, పున్న నాగిని, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సి లర్ లలిత, గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ అశోక్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మండల బిజెపి అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, బిజెపి నాయకులు జూలూరు అశోక్, నాగిరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఆర్పీలు, అంగన్వాడి వర్కర్లు, ఆశవర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 11 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు దాతలు అందించే సహకారంతో కష్టపడి విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని నారాయణ కళాశాల ఏజిఎం దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధులు కోరారు. గురువారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నారాయణ బిట్ బ్యాంక్, మోడల్ పేపర్స్‌తో కూడిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్స హిస్తూ అందిస్తున్న ఇలాంటి సహాయ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుంటూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కష్టపడి చదవాలని, రేపటినుండి మొదలయ్యే సంక్రాంతి సెలవులను సైతం సద్వినియోగపరుచుకొని విద్యార్థులు చదవాలని కోరారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తూ చదవుల్లో రాణించే పేద విద్యార్థులకు దాతల సహకారం తప్పక



ఉంటుందని అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.నరసకుమారి, సైదులు, శౌరి, వెంకటేశ్వరరావు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, కళ్యాణి, భవాని, రవి,స్రవంతి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జనవరి 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమఅర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు



రామాచార్యులు, పద్మనాభాచార్యులు,బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కన్నుల పండువగా ముగ్గుల పోటీలు

మేళ్లచెరువు జనవరి 11 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గులపోటీలు, బహుమతుల ప్రదానోత్స వం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ప్రదానోపాధ్యాయుడు ముధు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్య లో మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో అమావాస్య అన్నదానం

నేరేడుచర్లటౌన్ జనవరి 11 ప్రభాతవార్త



నేరేడుచర ్లలో గురువారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రముఖ వ్యాపారవేత్తలు రాచకొండ శ్రీనివాసరావు, పొలిశెట్టి వెంకటేశ్వరు ్లు, కొత్త ల క్ష్మణ్, గుండా సత్యనారాయణ, నల్లమల్ల శ్రీనివాసరావు బ్రదర్స్, ఉప్పల పుల్లయ్యలు ఆర్థిక సహాయం అందజేయగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమప్ప ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్‌జోన్ చైర్మన్ కొత్త ల క్ష్మణ్, ప్రముఖవ్యాపారవేత్తలు పొలిశెట్టి వెంకటేశ్వరు ్లు, గుండా సత్యనారాయణ, ఉప్పల పుల్లయ్య, మురారిశెట్టి రమేష్, కట్టమూరి మధు, కందిబండ హరి, నీలా రామ్మూర్తి, పాల్వాయి గోపాలకృష్ణ, గరిణె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలి

నేరేడుచర్లటౌన్ జనవరి 11 ప్రభాతవార్త



సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాలని శ్రీఅంజలి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సి పాల్ అలక సైదిరెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్లలోని శ్రీఅంజలి ఇంగ్లీష్ మీడి యం స్కూల్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకూబ్, నాగప్రసాద్, రవీందర్‌రెడ్డి, ఆదినారాయణ, జానకిరాములు, జనార్ధన్, శ్రీనివాసరెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

కొండమల్లేపల్లి 11 ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలోని నల్గొండ రోడ్డులో గల సంస్కృతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ కట్ట శిరీషరెడ్డి అధ్యక్షతన సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ కట్ట వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను పురస్కరించుకోని ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి పండుగ చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు విద్యార్థుల తల్లులు టీచర్స్ కలిసి రంగురంగుల ముగ్గులు వేసి పండుగ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కొత్త సంవత్సరం తొలి నెలలో వచ్చే మొదటి పండగ సంక్రాంతి కావడంతో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులు పండగ ప్రాముఖ్యతను వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శించారని ముఖ్యంగా తెలుగువారి లోగిళ్ల ముందు అందమైన రంగవల్లులతో అలంకరిస్తారు. అలా పిల్లలను చిన్నప్పటి నుండి మన తెలుగు పండగల గురించి వాటి ఔన్నత్యాన్ని తెలిజేయడం మన బాధ్యత అన్నారు. ముందు ముందు కూడా పెరుగుతున్న పాశ్చాత్య ధోరణికి అనుగుణంగా తెలుగు పండుగలను కూడా జరుపుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్ట్ షాపులు బంద్ చేస్తే రూ.లక్ష నజరానా

### - క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు క్రాంతికుమార్ ప్రకటన

నేరేడుచర్లటౌన్ జనవరి 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో బెల్ట్‌షాప్‌లు పూర్తిగా బంద్ చేస్తే గ్రామాభివృద్ధికి రూ.లక్ష నజరానా ఇస్తానని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షు డు, మాజీ సర్ పంచ్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. గురువారం విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ గ్రామంలో మందు విక్రయకేంద్రాలుగా బెల్ట్‌షా ప్‌లు రోజు రోజుకు పెరిగి పో తుం డటంతో గ్రామప్రజలు అప్పుల భారంతోపాటు అసాంఘిక కార్యక్ర మాలు, నేరాలు పెరిగి పోతున్నాయని, గ్రామంలో విచ్చలవి డిగామ ందు అమ్మకాల వలన జరిగే అనర్థాలను దృష్టిలో పెట్టుకొని మునుగోడు ఎమ్మె ల్యే రాజగోపాల్‌రెడ్డి వారి నియోజకవర్గంలో బెల్ట్‌షాప్‌లు ఎత్తివేసిన గ్రామానికి రూ.5లక్షల నజరానా ప్రకటించడాన్ని స్వాగతిస్తూ అతన్ని ఆదర్శంగా తీసుకొని పెంచికల్‌దిన్న గ్రామంలో కూడా అలాంటి వాతావరణం ఏర్పడితే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయాన్ని వెలువరించినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బెల్ట్ దుకాణాదారులు సహకరించి గ్రామాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.



## అయోధ్యలో రామమందిర నిర్మాణం చేయడం హర్షణీయం

ఆలేరు, జనవరి 11, ప్రభాతవార్త :



అయోధ్యలో రామమందిర నిర్మాణం చేయడం హర్షణీయమని ఆలేరు సీనియర్ పాత్రికేయులు శనిగరం శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో గడపగడపకు శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. అయోధ్యలో లోకాభిరాముని మందిరం నిర్మాణం చేయడం హిందువులందరికి సంతోషదాయకమని అన్నారు. ఈనెల 22న అయోధ్యలో జరిగే ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రజలందరూ తిలకించాలని ఆయన కోరారు. ఈ అక్షింతలను పంపిణీ కార్యక్రమంలో శనిగరం కవిత, అయితి వెంకటేష్, పసునూరి వీరేశం, సత్యం పంతులు, బజ్జూరి రవి, సదానందం, చొల్లేటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక

ఆలేరు, జనవరి 11, ప్రభాతవార్త :



ఆలేరు ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ పట్టణ కేంద్రంలోని కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు సంగిస్వామి అధ్యక్షతన జరిగిన నూతన మండల కమిటీ ఎన్నికల సమావేశంకు ముఖ్య అతిథిగా కూరెళ్ళ రమేష్, జిల్లా అధ్యక్షుడు బైరపాక నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ బోట్ల శ్రీను ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షుడు బైరపాక సురేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా దాతరపు నరేష్ మాదిగ, ఉపాధ్యక్షుడుగా కంట బాలరాజు, లాజర్, ప్రధాన కార్యదర్శులుగా కందుల స్వామి, బంగారం మురళి, చందు రాములు, కందుల స్వామి, ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు కృష్ణ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## సాయి సిద్దార్థ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

కొండమల్లేపల్లి 11 ప్రభాతవార్త



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో గురువారం సాయి సిద్దార్థ పాఠశాలలో సంక్రాంతి పండుల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేస్తూ పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. విద్యార్థులచే హరిదాసు వేషం వేయించారు. విద్యార్థులు పాఠశాల మైదానంలో చక్కని ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలతో చూడముచ్చటగా అలంకరించారు. అదేవిధంగా విద్యార్థులచే భోగి మంటలు వేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రావు, ఉపాధ్యాయులు రాజు, రాజీవ్, రమేష్ తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

త్రిపురారం,11జనవరి,ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి ఈ నెల 12 శుక్రవారం మండల కేంద్రానికి రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మండలానికి మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి,షాధి ముబారక్ చెక్కులను స్థానిక రైతు వేదికలో జరిగే కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## పండుగల ప్రాశిష్ట్యాన్ని సమాజానికి తెలపాలి

త్రిపురారం,11జనవరి,ప్రభాతవార్త:



విద్యార్థి దశనుండే విద్యార్థులు వివిధ పండుగల ప్రాశిష్ట్యాన్ని తెలుసుకోవాలని స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కందిమల్ల దామోదర్ అన్నారు. గురువారం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రంగవల్లి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పలు సందేశాత్మక రంగవల్లులను తీర్చిదిద్దిన వారిని ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. అంతకుముందు భోగి మంటలు చుట్టూ విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మెరుగు మహేష్,వెంకట్, నగేష్, అహ్మద్, నాగరాజు, పరమేష్, మానస, జ్యోతి, మాధవి, శ్వేత, అనంత లక్ష్మి,సరిత, రాజేశ్వరి,తదితరులు ఉన్నారు.

## శాలిగౌరారంలో ఘనంగా కుడారై ఉత్సవం

శాలిగౌరారం 11 ప్రభాతవార్త



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శాలిగౌరారంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో గురువారం కుడారై ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం శ్రీ గోదాదేవి అమ్మవారికి కుడారై పాయస నివేదన చేశారు. పాయస వితరణ భక్తులు గోదల ప్రశాంతి-వెంకటరెడ్డి దంపతులు చేశారు. ఈ కార్యక్రమంలో చామల వాణి-వెంకటరమణరెడ్డి దంపతులు, ఆలయ ధర్మకర్తలు శేషం నర్సింహాచార్యులు, శేషం జగన్‌మోహనచార్యులు, భక్తులు దునక వెంకన్న, వాడపెల్లి జగన్, రంగు భిక్షం, పదాల రమేష్, శ్రీమన్నారాయణ, మాలధరులు భక్తులు పాల్గొన్నారు.

## మోడల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

శాలిగౌరారం 11 ప్రభాతవార్త

శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశానికి, ఏడు నుంచి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఈ నెల 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.రాగిణి కోరారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 22వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7వ తేదిన ఉంటుందన్నారు.

## నేటి నుంచి 16 వరకు సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు బంద్

శాలిగౌరారం 11 ప్రభాతవార్త

శాలిగౌరారం మండలం మాదారంలోని టిఆర్ఆర్ కాటన్ మిల్‌లో సిసిఐ కేంద్రం సంక్రాంతి సందర్భంగా శుక్రవారం నుంచి ఈ నెల 16 వరకు కొనుగోళ్లు బంద్ చేస్తున్నట్లు శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇస్లావత్ చీనా నాయక్ తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఈ నెల 17న ప్రారంభిస్తామన్నారు.

# పర్సన్ ఇంచార్జిల పర్యవేక్షణలోనే చేనేత సంఘాలు

**-కునారిల్లుతున్న కార్మికుల సమస్యలు**

*గుండాల ప్రభాతవార్త:*

ఆరేళ్ళుగా పర్సన్ ఇంచార్జిల పాలనలోనే చేనేత సహకార సంఘాలు కొనసాగుతున్నాయి. ఎన్నికలను ఇంకెన్నేళ్ళు వాయిదా వేస్తారని పలువురు చేనేత కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహించాల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలిసి ఉంది. గత 6 ఏళ్లగా 6 నెలలకు ఒక్కసారి 10 దపాలుగా గడువును పొడిగిస్తూ చేనేతరంగాన్ని నిర్వీర్యం చేస్తోందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. 2018 ఫిబ్రవరి 12వ తేదీ నాటికి చేనేత సహకార సంఘాల పాలకవర్గాల గడువు ముగిసినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను వాయిదావేస్తూ వస్తోంది. గతంలో ఉన్న పాలకవర్గాలకే పర్సన్ ఇన్చార్జీగా బాధ్యతలు అప్పగిస్తూ వస్తోంది. ఆరు మాసాలకొక్కసారి పర్సన్ ఇంచార్జ్ కమిటీని పొడిగింపు చేస్తూ వస్తున్నారు. ఫిబ్రవరి 20 నుంచి ఆగస్టు 9, 2023 మరోసారి కమిటీ కాలవ్యవదిని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్నికల నిర్వహణపై ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో ఉమ్మడి జిల్లాలని చేనేత సహకార



సంఘాలకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సహకార, పవర్ లూమ్లు కలిపి మొత్తం 84 సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 25,800 మంది కార్మికులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 43 సహకార సంఘాలు, ఏడు పవర్ లూమ్ సంఘాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 18,882 మంది చేనేత మంది కార్మికులు ఉన్నారు. మగ్గం నేసేకార్మికులు 6,294 మంది ఉండగా, చేనేత అనుబంధ రంగంలో పనిచేస్తున్న వారు సుమారుగా 12588 మంది ఉన్నారు. ఈ సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. 2013 ఫిబ్రవరి 12న ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. వీటి పదవి కాలం ముగియడంతో పర్సన్ ఇంచార్జిలను నియమించింది. అప్పటి నుంచి ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి వారి గడువు పొడుగిస్తూ వస్తున్నది. కాగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని, సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మరోసారి ఇలాంటి తరుణంలో సహకార సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందా లేక మరో దఫా కూడా పొడిగిస్తుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాలకవర్గాల గడువు పూర్తయి ఆరేళ్ల అవుతున్నా ఎన్నికలు నిర్వహించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోంది. చేనేత కార్మికులు నిత్యం సమస్యలతో సతమతమవుతున్నారు. ఇటీవల 14 ఏర్పడి నెల రోజులు గడిచిపోతున్న చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను ప్రారంభించకపోతుండడంతో మరో దఫా పొడిగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

## అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్ర



*మఠంపల్లి జనవరి 11 ప్రభాతవార్త*

మఠంపల్లి మండలకేంద్రంలో గురువారం అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని వేణుగోపాలస్వామిఆలయం లో అక్షింతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గురువారం వందలాదిమంది భక్తులు, గ్రామప్రజల సమక్షంలో ఆలయంవద్ద నుండి శోభాయాత్ర ప్రారంభమై గ్రామంలో 4 గంటలపాటు కన్నులపండువగా కొనసాగింది. భక్తి విభావరి కార్యక్రమాలతో శోభాయాత్ర నిర్వహించారు. శు క్రవారం గ్రామంలో ప్రతి ఇంటికి అక్షి తలు పంపిణీ జరిగే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌లోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో ముందస్తు సం క్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు పాఠశాల ఆవరణను రంగురంగుల రంగువల్లులతో అలం కరించారు. డిజిఎం సుధాకర్, ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, ఉపాధ్యాయులు చిన్నారులకు భోగి పండ్లనుపోసి ఆశీర్వదించారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే పాలపొంగళ్ళు, భోగిమంటలు, పతంగులాట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమాల్లో అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేందర్, ఇంఛార్జులు ప్రేమ్‌సాగర్, నాగకన్య, సంధ్య, ఉపాధ్యాయులు నాగమల్లీశ్వరి, సరిత, లక్ష్మి, శ్రీకళ, మమత, శ్వేత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గోదాదేవికి ఒడిబియ్యం పోసి మహిళ భక్తుల ప్రత్యేక పూజలు

*హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌లోని పురాతన దేవాలయం శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా గురువారం గోదాదేవికి మహిళ భక్తులు సారే (వడిబియ్యం) అందించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాతఃకాలంలో శ్రీవిష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి సేవాకాలం, శాత్తుమురై చేశారు. గోదాదేవి విరజితా తిరుప్పావైనిని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. అలాగే గోదా అమ్మవారిని పట్టు వస్త్రాలతో తులసిమాలలతో అందంగా



అలంకరించారు. మహా మండపంలో వేదిక ఏర్పాటుచేసి దానిపై ఉత్సవమూర్తిని అధిష్టింప జేశారు. శ్రీసూక్తంపారాయణాన్ని అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. పసుపు, కుంకుమ, గాజులు, కాటుక, గంధం, పూలు, పండ్లులాంటి పంచ ద్రవ్యాలను అమ్మవారికి సమర్పించి పసుపు బియ్యంతో ఒడినింపారు. సాయంకాలం స్థానిక భక్తులు దోనపాటి నర్సింహమూర్తి శోభారాణి దంపతులచే సహస్రనవల పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది శ్రీనివాస్, అర్చ కులు నరసింహా చార్యులు, రంగభట్ట రాచార్యులు, స్థానా చార్యులు, రామకృష్ణ మాచార్యులు, వెంకట నరసింహాచార్యులు, మహిళలు గర్రె భారతమ్మ, వంకాయల పద్మావతి, కళావతి, శ్రీదేవి, శోభారాణి, గీత మొదలగువారు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మున్సిపాల్టీలోని 13వ వార్డులో ఈనెల 13న నిర్వహించే ముగ్గుల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని హుజూర్‌నగర్ నియోజకవర్గ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరం అనిత ప్రభాకర్‌రెడ్డి దంపతులు ఆహ్వానించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం మంచి కార్యక్రమమని పోటీ నిర్వహిస్తున్న దేవరం అనిత ప్రభాకర్‌రెడ్డిలను అభినందించి ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తేజావత్ రాజునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.


## ఎంఆర్‌పిఎస్ (తెలంగాణ) పట్టణ అధ్యక్షునిగా రెడపంగు రాముమాదిగ



*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా రెడపంగు రాముమాదిగను గురువారం నియమించారు. పట్టణంలోని టౌన్‌హాల్‌లో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపయ్యమాదిగ ఆదేశాల మేరకు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీని నియోజకవర్గ ఇంచార్జ్ పెద్దపంగ కాటమయ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు చింత బాబుమాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్‌ను రాష్ట్రఅధ్యక్షులు మేడి పాపయ్యమాదిగ నాయకత్వంలో బలోపేతం చేసి మాదిగ హక్కులను రాజ్యాంగబద్ధంగా కాపాడుకుంటామన్నారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చిన ఏబిసిడి వర్గీకరణ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. డప్పు చెప్పులను కుట్టే మాదిగలకు ప్రభుత్వం రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ మాదిగ, కస్తాల రవి, మేళ్లచెరువు ముక్కంటి, కస్తాల శ్రావణ్, ఎడవెల్లి వీరబాబు, కస్తాల సైదులు, కందుకూరి రాము, రాజేష్, వీరబాబు, చెరుకుపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజలు



*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ శ్రీలక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సుప్రభాతసేవ, ఆరాధన, మంజలి ఉత్సవంలో భాగంగా గోదా అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృత అభిషేకాలు, సేవాకాలం, 26వ పాశురపఠనం నిర్వహించారు. అలాగే గోదా అమ్మ వారికి పంచామృత అభిషేకం అనంతరం వికాస తరంగిణి హుజూర్‌నగర్‌వారిచే వడిబియ్యం సారే కార్యక్రమం వైభవంగా కన్నులపండువగా నిర్వహించారు. తదుపరి ఆరగింపు, మంగళశాసనం, తీర్థప్రసాదాల వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎంపి లక్ష్మణ్‌రావు, చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, శ్రీనివాసా చార్యులు. అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ రాధిక దంపతులు, మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు దంపతులు, కొత్త సుదర్శన్, గెల్లి రంగారావు, కామిశెట్టి స్వామి శ్రీనివాస్, దొంతగాని పుల్లయ్య, గంధం పార్వతమ్మ, ముదుంబై లక్ష్మి, విజయారెడ్డి, సుప్రియ, సీత, లక్ష్మి, అరుణమ్మ, చిమట సోమలింగం, గువ్వల నరేష్, చిమట సోమలింగం, గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, ఆలయసిబ్బంది, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి కనిపించడం లేదని ఫిర్యాదు

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 11 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంకు చెందిన గోసుల లింగయ్య చిన్న కుమార్తె గోసుల మహాలక్ష్మి (22) ఈనెల 10న తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులకు వెళ్లగా ఎవరికీ చెప్పకుండా ఎటోవెళ్లిపోయిందని ఈ విషయంలో అన్నిచోట్ల గాలించి బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకి తెలియకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో తండ్రి లింగయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగారెడ్డి తెలిపారు.

## ఎంపివోపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి



**మునగాల, జనవరి 11 ప్రభాతవార్త**

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మండల పంచాయితీ అధికారి భూపాల్‌రెడ్డిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మండల పంచాయితీ అధికారి భూపాల్‌రెడ్డి విధుల్లో చేరిన నాటి నుండి నేటి వరకు మండలంలోని గ్రామపంచాయితీల్లో చేపట్టిన పనుల బిల్లుల విషయంలో అవినీతికి పాల్పడుతూ కమీషన్ ఇవ్వకుంటే చెక్ జనరేట్ చేయకుండా నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెడుతున్నాడని ఆరోపించారు. అదే విధంగా మండలంలోని సర్పంచ్‌లు, గుత్తేదారులు ఇతర పనుల కొరకు మండల పరిషత్ కార్యాలయానికి వస్తున్న ప్రజాప్రతినిధులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు, గుత్తేదారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ తన అనుయాయుల చేత ఆర్‌టిఐ దాఖల చేయించి ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, గ్రామపంచాయితీ పనుల తీర్మానాల విషయ ంలో సైతం కలుగజేసుకుంటు సర్పంచ్‌ల హక్కులకు భంగం కలిగిస్తున్నాడని ఆరోపించారు. సదరు అధికారి అవినీతిపై స్పందించి తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వీరంరెడ్డి లింగారెడ్డి, కేసగాని వెంకటేశ్వర్లు, రమేష్, ప్రసాద్, చింతకాయల ఉపేందర్, సోములు, ఎల్. సంజీవ్, కామళ్ల బుచ్చమ్మ, గోపిరెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ ఎల్. వెంకన్న తదితరులు ఉన్నారు.

## సాగర్‌ను సందర్శించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి



**నాగార్జునసాగర్, జనవరి 11, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్‌ను గురువారం జమ్ముకాశ్మీర్ మరియు లడక్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి, జమ్మూకాశ్మీర్ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఎగ్జిక్యూటీవ్ చైర్మన్ టస్సి రబస్తాన్ కుటుంబసమేతంగా సాగర్‌ని సందర్శించారు. సందర్శనలో భాగంగా బుధవారం రాత్రి నాగార్జునసాగర్ చేరుకున్న న్యాయమూర్తి దంపతులు గురువారం నాగార్జున కొండ మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం వారు బుద్ధవనం చేరుకొని బుద్ద చరిత వనంలోని బుద్దుని పాదాలవద్ద పుష్పాంజలి ఘటించారు. ఆపైన మహాస్తుపంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. వీరికి నాగార్జునకొండ చారిత్రక విషయాలను, బుద్ధవనం ప్రత్యేకతలు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ వివరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్, లడక్‌ప్రాంతాలనుంచి బౌద్ద మతస్తులు అధిక సంఖ్యలో నాగార్జునసాగర్‌ను సందర్శిస్తుంటారని తాము కూడా బౌద్ద మతస్తులు అధిక సంఖ్యలో నాగార్జునసాగర్ ను సందర్శిస్తుంటారని తాము కూడా బౌద్ద ఆరాధకులుగా నాగార్జునసాగర్‌ను సందర్శించామన్నారు. నాగార్జున కొండ మ్యూజియంలోని పాలరాతి శిల్పాలు, నూతనంగా ఏర్పాటు చేసిన బుద్ద వనములోని మహాస్థూపం దాని అంతర్భాగంలోని ధ్యాన మందిరం తమను ఎంతగానో ఆకట్టుకుందన్నారు. బుద్దుని బోధకులకు ప్రశాంత వాతావరణానికి అనుగుణంగా బుద్ధవనాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. వీరితో పాటు ప్రోటోకాల్ డిప్యూటీతహశీల్దార్ శరత్‌చంద్ర, పెద్దవూర మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ దండ శ్రీనివాస్‌రెడ్డి, బుద్ధవనం సూపర్వైజర్ విష్ణు, నిడమనూరు కోర్టు సిబ్బంది కాలిక్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

### నిర్ణీత గడువుల్లో ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేయాలి
### తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలి
### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 6 గ్యారెంటీ పథకాలకు సంబంధించిన ప్రజా పాలన ధరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే అన్నారు. ఆయన గురువారం మోటకొండూర్ మండలంలో మండల పరిషత్, గ్రామపంచాయతీ ఆవరణంలోని ఐకేపీ, సబ్ రిజిష్టర్ తహసిల్దార్ కార్యాలయాలలో మొత్తం 16 కంప్యూటర్ సిస్టం ద్వారా డాటా ఎంట్రీ నమోదు చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రజాపాలన ధరఖాస్తు వివరాలను వెబ్‌సైట్‌లో తప్పులు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిష్టర్ తహసిల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో కిషన్, డీ.టీ.సురేష్, తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**వేములపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి చెందిన మాలి ప్రతాప్‌రెడ్డి, భాస్క వెంకటయ్య ఇటీవల మృతి చెందడం జరిగింది. గురువారం నిర్వహించిన మృతుల దశదినకర్మ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. మృతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్‌లు రేగట్టే రవీందర్‌రెడ్డి, నగవెల్లి మదు, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, ఎలే నాగేశ్వర్‌రావు, ఎల్లారెడ్డి, పుట్టల వెంకన్న, బొంగర్ల వినోద్, మాతంగి చంటి బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబిఐ విచారణను కాంగ్రెస్ ఎందుకు కోరటం లేదు

### మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**నల్లగొండ అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐ విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కోరడం లేదని బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. గురువార బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేము అధికారంలోకి వస్తే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపైన, విద్యుత్ రంగం, మిషన్‌కాకతీయ, మిషన్ భగీరథ, భూకేటాయింపులపై సిబిఐ విచారణ జరిపిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు ఎందుకు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైన విచారణ జరిపించాలని కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి కోరితే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాన్సెన్స్ అని సంబోధించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టు అయిన ఎస్ఎల్‌బిసిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత సమయంలో పూర్తి చేస్తుందో చెప్పాలని కోరారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన 88వేల కోట్ల రూపాలయను ఎలా చేస్తారు? ఎప్పుడు ఇస్తారు శ్వేత పత్రం రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒళ్ళు దగ్గర పెట్టుకొని పరిపాలన చేయాలని ప్రజలకు ఇచ్చినహామీలను ఏ ఒక్కటి నెరవేర్చకపోయిన ప్రాజక్షేత్రంలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలో బిజెపి డబుల్ డిజిట్ స్థానాలకు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, కంకణాల శ్రీధర్‌రెడ్డి, గార్లపాటి జితేంద్రకుమార్, నూకల నరసింహారెడ్డి, శ్రీదేవిరెడ్డి, పోతేపాక సాంబయ్య, జుట్టు కొండ సత్యనారాయణ, నాగం వర్షిత్‌రెడ్డి, కంకణాల నివేదిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపాలిటీకి జాతీయ, రాష్ట్ర స్థాయి ర్యాంకులు

### హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ కమీషనర్ కె.వెంకటేశ్వర్లు

**నల్లగొండ అర్బన్, జనవరి 11, ప్రభాతవార్త:**

స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో నల్లగొండ మున్సిపాలిటీ రాష్టంలో మూడు ర్యాంకు, జాతీయస్థాయిలో 92వ ర్యాంకు సాధించిందని హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రిలీజ్ చేసిన స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు 2023లో లక్షకుపైగా జనాభా ఉన్న పట్టణాలలో జాతీయ స్థాయిలో 446 పట్టణాలు పోటీ పడగా నల్లగొండ పట్టణానికి 92వ ర్యాంకు దక్కిందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్టంలో 11 పట్టణాలు పోటీ పడగా గ్రేటర్ హైద్రాబాద్ పట్టణానికి ఒకటవ స్థానం , కరీంనగర్ మున్సిపల్ పట్టణానికి రెండవ స్థానం దక్కించుకోగ, నల్లగొండ పట్టణానికి మూడో ర్యాంకు దక్కించుకున్నాయని పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపాలిటీకి రాష్ట్ర జాతీయ ర్యాంకు రావడం పట్ల మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ నల్లగొండ పట్టణ ర్యాంక్ సాధించడంలో సహకరించిన పట్టణ ప్రజలకు, కౌన్సిల్ సభ్యులకు, మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేసినందుకు కృతజ్ఞతగా

**నార్కట్‌పల్లి, జనవరి 11 ప్రభాతవార్త**

గత ఐదు సంవత్సరాలుగా అధికారులతో కలిసి సమన్వయంతో గ్రామాలలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసి వివిధ రంగాలలో మండలాన్ని జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చేలా చేసిన మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లకు జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశ ం, ఎంపిపి సైదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిడిఓ యాదయ్య తదితర అధికారులు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వివిధ గ్రామాల సర్పంచ్‌లను ఉద్దేశించి స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈ నెల 31న వీరి పదవీ కాలం ముగియనుండడంతో ఇప్పటివరకు వారు అందించిన సేవలకు కృతజ్ఞతగా వారిని శాలువాలు, పూలమాలలు మరియు మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ తమ తమ గ్రామాల సమస్యలను తీర్చడానికి అధికారులు, సిబ్బంది ఇచ్చిన సహాయ సహకారాలకు, అదే విధంగా ప్రభుత్వం నుండి అందిన సహకారానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతోనే మండలంలోని ప్రజల ఇబ్బందులు తొలిగి సమస్యలను పరిష్కరించగలిగామని వారు అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.